అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 237 | 07-10-2025 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## సుప్రీంకోర్టులో తెలంగాణ

# ప్రభుత్వానికి ఊరట

2 లో..



- బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటిషన్ కొట్టివేత
- హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా విచారించలేం
- సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ

సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట లభించింది. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.



## సుప్రీం కోర్టు తీర్పు

# శుభపరిణామం

- 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం
- ఢిల్లీలో మీడియాతో మంత్రులు భట్టి, పొన్నం

సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీం కోర్టులో వేసిన కేసును న్యాయస్థానం కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నాం.. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తాం.. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసింది.. ఈ కేసులో తెలంగాణ ప్రభు త్వం తరపున బలమైన వాదనలు వినిపించాం.. 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టమైన వైఖరితో ఉన్నాం.. ఈ రిజర్వేషన్ల కోసం జీవో కూడా విడుదల చేశాం.. మా నిర్ణయానికి మేము కట్టు బడి ఉన్నామని తెలిపారు. సుప్రీం తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు.



## పరిశ్రమలు పెట్టే వారికి

# అన్నిరకాల మద్దతు

హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ అంగీకారం
రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ నిర్ణయం
సిఎం రేవంత్‌తో పరిశ్రమ ప్రతినిధుల భేటీ

వార్త 6లో



## సుప్రీం తీర్పు శుభపరిణామం

42శాతం రిజర్వేషన్లకు ఢోకా లేదు
పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్


2 లో..

## నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

### 14న కౌంటింగ్.. అదేరోజు ఫలితం ప్రకటన

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్ వచ్చింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపింది. అనంతరం నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేస్తున్నట్లు పేర్కొంది. బీహార్ ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ తదితర రాష్ట్రాల్లో పలు అసెంబ్లీ ఉప ఎన్నికలను నిర్వహించనున్నారు. ఈనెల 13న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్లకు ఈనెల 21




వరకు గడువు విధించనున్నట్లు సమాచారం. అలాగే స్వీకరించిన నామినేషన్లను 22వ తేదీన పరిశీలన చేయనున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. బీహార్‌తో పాటే నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీహిల్స్ పరిధిలో మొత్తం 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఇక్కడ ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. నోటిఫికేషన్ విడుదల: అక్టోబర్ 13, నామినేషన్లకు తుది గడువు: అక్టోబర్ 21, నామినేషన్ల పరిశీలన: అక్టోబర్ 22, నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు: అక్టోబర్ 24 పోలింగ్ తేదీ: నవంబర్ 11, ఓట్ల లెక్కింపు : నవంబర్ 14న ఉంటుంది.



2 లో..

## వరుసగా రెండోరోజూ ట్రాఫిక్ జామ్

హైదరాబాద్-విజయవాడ రహదారిపై ఇక్కట్లు
ఎల్‌బి నగర్ మెట్రో వద్ద కిలోమీటర్ వరకు ప్రయాణికుల క్యూ

## మోగిన బీహార్

# ఎన్నికల నగారా

- రెండు విడుతల్లో ఎన్నికల నిర్వహణ
- నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు
- నవంబర్ 14న కౌంటింగ్..అదేరోజు ఫలితాలు
- 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు
- ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు
- ఓటు వేయనున్న 7.43 కోట్ల మంది ఓటర్లు
- అందులో 3.92 కోట్ల పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు
- షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

వివరాలు 2 లో..





## జస్టిస్ గవాయ్‌పై దాడి యత్నం

దేశ చరిత్రలో ఇదో చీకటి రోజు
ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ గవాయ్‌పై జరిగిన దాడి యత్నాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ ట్వీట్ చేశారు. దేశ న్యాయవ్యవస్థలోని అత్యున్నత అధికారిపై దాడి చేసి బెదిరించడానికి జరిగిన దుర్మార్గపు ప్రయత్నాన్ని తాను మాటల్లో ఖండించలేనని చెప్పారు. ఇది మన దేశ చరిత్రలో చీకటి రోజు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఇటువంటి పిరికి దాడులకు తాను భయపడబోనని ధైర్యంగా ప్రకటించిన ధైర్యవంతుడైన ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ కి దేశ పౌరులతో కలిసి తాను సంఘీభావం ప్రకటిస్తున్నట్లు రాసుకొచ్చారు.. గవాయ్‌పై దాడి చేసేందుకు ఓ లాయర్ యత్నించాడు.

2 లో..



## మీరు పనులు వదిలి వెళితే

# మేం చేస్తున్నాం

మీరు బకాయిలు పెట్టిన డబ్బులు చెల్లిస్తున్నాం
శరవేగంగా టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణం
హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి



## జూబ్లీహిల్ టికెట్ బిసికే దక్కుతుంది

2 లో..

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బిజెపి కసరత్తు

నేడు అభ్యర్థిని ఖరారు చేసేందుకు నేతల భేటీ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

భాజపా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ మంగళవారం సమావేశం కానుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అభ్యర్థిని ఈ సమావేశంలో ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే నియోజవర్గం నుంచి సమాచారం సేకరించారు. ముగ్గురు పేర్లతో కూడిన జాబితాను అధిష్ఠానానికి పంపించనుంది. బుధవారం అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రేసులో జూటూరు కీర్తిరెడ్డి, వీరపనేని పద్మ, లంకల దీపక్ రెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేసి మూడో స్థానానికే పరిమితమయ్యారు. జూబ్లీహిల్స్ ఉపపోరులో నిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# సుప్రీంతీర్పు శుభపరిణామం

## 42శాతం రిజర్వేషన్లకు ధోకా లేదు

## పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బీసీ రిజర్వేషన్ల పిటిషన్‌కు కొట్టివేస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల కాంగ్రెస్ నేతలు స్పందించారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందిస్తూ.. సుప్రీం తీర్పు శుభ పరిణామమన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీం కోర్టులో వేసిన కేసును కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తామని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసిందని తెలిపారు. 8వ తేదీన హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నామన్నారు. బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం అన్ని వర్గాలు సహకరించాలని మహేష్ గౌడ్ కోరారు. సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ కొనగాల మహేష్ అన్నారు. బీసీ బిడ్డలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇస్తే కొందరు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. బీసీలకు రిజర్వేషన్ల పెంపు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధిగా ఉందన్నారు. బీజేపీ బీఆర్ఎస్‌లు చేస్తున్న కుట్రలను బీసీలు అర్థం చేసుకోవాలని అన్నారు. బీసీ బిడ్డల నోటి దగ్గర ముద్దను లాక్కోవద్దని హితవు పలికారు. బీఆర్ఎస్ నేతలు కుల సంఘ నాయకుని ముద్ర వేసుకుని కోర్టుకు వెళ్తున్నారని తెలిపారు. బీసీల రిజర్వేషన్ల పెంపును అడ్డుకునే ఉత్సాహాన్ని బీసీలు గమనిస్తున్నారని మహేష్ పేర్కొన్నారు.

# వరుసగా రెండోరోజూ ట్రాఫిక్ జామ్

## హైదరాబాద్-విజయవాడ రహదారిపై ఇక్కట్లు

## ఎల్‌బి నగర్ మెట్రో వద్ద కిలోమీటర్ వరకు ప్రయాణికుల క్యూ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

దసరా సెలవులకు వెళ్లిన వారు తిరిగి రావడంతో వరుసగా రెండోరోజూ విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. నల్గొండ జిల్లా చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర రాకపోకలు స్తంభించిపోయాయి. దీంతో వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పెద్దకాపర్తి, చిట్యాల వద్ద వంతెన నిర్మాణ పనుల వల్ల ఈ సమస్య ఏర్పడింది. దసరా సెలవుల తర్వాత ప్రయాణికులు నగర బాట పట్టడంతో వాహనాల రద్దీ నెలకొంది. మరోవైపు పంతంగి టోల్ ప్లాజాతో పాటు చౌటుప్పల్, దండు మల్కాపురం వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పోలీసులు వాహనాల రద్దీని క్రమబద్ధీకరించే ప్రయత్నం చేసారు. హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ చింతలకుంట నుంచి కొత్తపేట వరకు భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. చింతలకుంట పైవంతెనపై ట్రావెల్స్ బస్సులు నిలిచిపోయాయి. ట్రాఫిక్‌జామ్ కారణంగా కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు. దసరా పండుగ సెలవులు ముగియడంతో ప్రజలు హైదరాబాద్ తిరిగి చేరుకుంటున్నారు. దీంతో ఎల్బీనగర్ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఎంతకూ వాహనాలు కదలక పోవడంతో జనం మెట్రో రైలును ఆశ్రయించారు. దీంతో ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ వద్ద ప్రయాణికులు కిక్కిరిసిపోయారు. ఈ నేపథ్యంలో మెట్రో సిబ్బంది ప్రయాణికులను క్యూ పద్ధతిలో పంపిస్తున్నారు. జిల్లాల నుంచి వచ్చిన వారితోపాటు ఆఫీసులు, వివిధ పనుల నిమిత్తం వెళ్లేవారు పెద్ద సంఖ్యలో ఉండటంతో కిలోమీటర్ మేర క్యూలైన్‌లో నిల్చున్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. క్యూలైన్ నుంచి ప్లాట్‌ఫారం వద్దకు చేరేందుకు సుమారు రెండు గంటల సమయం పడుతున్నది. మరోవైపు చౌటుప్పల్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. నల్లగొండ జిల్లా చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు వాహనాలు నిలిచిపోయాయి. దసరా సెలవుల తర్వాత ప్రయాణికులు నగరబాట పట్టడంతో వాహనాల రద్దీ నెలకొంది. మరోవైపు పంతంగి టోల్ ఎ÷-లాజాతో పాటు చౌటుప్పల్, దండు మల్కాపురం వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పోలీసులు వాహనాల రద్దీని క్రమబద్ధీకరించే ప్రయత్నం చేస్తున్నారు.

# జూబ్లీహిల్ టిక్కెట్ బిసికే దక్కుతుంది

## మంత్రి పొన్నం ప్రభాకర్ విశ్వాసం

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో వందశాతం బీసీకే సీటు వస్తుందనే నమ్మకం తనకు ఉందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నాయకులు ఇప్పటికే పర్యటన చేస్తున్నట్లు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గణెళిష్ గెలిచారని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు విజ్ఞతతో ఓటు వేస్తారన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గెలుస్తోందని పొన్నం ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధికి పదేళ్లుగా దూరమైందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు సానుభూతి పేరిట మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబాన్ని రోడ్డు మీద పడేసి రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. షెడ్యూల్ కూడా రావడంతో అభ్యర్థిని ప్రకటించి ప్రచారంలోకి వెళతామన్నారు. ఇదిలావుంటే 42 శాతం రిజర్వేషన్లపై సుప్రీంలో సోమవారం విచారణ జరిగింది. తెలంగాణ తరఫున సింఘ్వీ , దవే వాదనలు వినిపించారు. ఈ క్రమంలో తెలంగాణ మంత్రులు భట్టి విక్రమార్క , పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి ఆదివారం రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఇవాళ విచారణ చేపట్టిన ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది.

# వైద్యశాస్త్రంలో విశేష కృషి

## ముగ్గురికి నోబెల్ బహుమతి ప్రకటన

న్యూఢిల్లీ, వైద్యశాస్త్రంలో విశేష కృషి చేసినందుకుగాను మేరీ ఇ.బ్రంకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకగుచీలకు ఈ ఏడాది అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం 2025 వరించింది. రోగనిరోధక వ్యవస్థకు సంబంధించిన పరిశోధనలకు గుర్తింపుగా ఈ ముగ్గురికీ అవార్డు దక్కింది. స్వీడన్‌లోని స్టాక్‌హోంలో నోబెల్ బృందం ఈ ప్రకటన చేసింది. మేరీ ఇ.బ్రంకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్ అమెరికాకు చెందినవారు కాగా సకగుచీ జపాన్‌కు చెందిన పరిశోధకుడు. వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం ఈ నెల 13వ తేదీ వరకు కొనసాగనుంది. శరీరంలో శక్తిమంతమైన రోగనిరోధక వ్యవస్థకు నియంత్రణ తప్పనిసరి. లేకపోతే.. సొంత అవయవాలపై దాడి చేసే అవకాశం ఉంది. దీన్ని నిరోధించే 'పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్'కు సంబంధించిన ఆవిష్కరణలకుగానూ ఈ ముగ్గురికి నోబెల్ లభించింది. రోగనిరోధక కణాలు సొంత శరీరంపై దాడి చేయకుండా అడ్డుకునే 'రెగ్యులేటరీ టీ సెల్స్'ను వీరు గుర్తించారు. రోగనిరోధక వ్యవస్థ ఎలా పనిచేస్తుందో, అందరికీ ఆటోఇమ్యూన్ వ్యాధులు ఎందుకు రావో అర్థం చేసుకునేందుకు వారి ఆవిష్కరణలు దోహదపడతాయని నోబెల్ కమిటీ ఛైర్మన్ ఓలె కాంపే తెలిపారు.

# సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

## బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటిషన్ కొట్టివేత

## హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా విచారించలేం

## సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట లభించింది. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాదులు సిద్దార్థ దవే, అభిషేక్ సింఘ్వీ, ఏడీఎన్ రావు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టికల్ 32 కింద పిటిషన్ ఎందుకు ఫైల్ చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాదిని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ప్రశ్నించింది. హైకోర్టు స్టే ఇవ్వనందున సుప్రీంకోర్టుకు వచ్చామని పిటిషనర్ పేర్కొన్నారు. హైకోర్టు స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. అనంతరం పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం కొట్టివేసిందివసంది. దీంతో బీసీల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ రిలీఫ్ లభించింది. అంతేగాకుండా బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ని విచారించడానికి నిరాకరించింది సుప్రీంకోర్టు. తెలంగాణ హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాదులు తెలిపారు. హైకోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నందున... విచారణకు స్వీకరించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఎలా జోక్యం చేసుకుంటుందని ప్రశ్నించింది ధర్మాసనం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, జీవో నెంబర్- 9ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానంలో సోమవారం విచారణ జరిగింది. ఈ విచారణకు స్వయంగా తెలంగాణ మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. వీరు సీనియర్ న్యాయవాదులతో ఆదివారం నుంచి మంతనాలు జరిపారు. ప్రభుత్వ వాదనలను గట్టిగా వినిపించాలని కోరారు. దీంతో ఇక ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లేందుకు దాదాపుగా మార్గం సుగమమయ్యిందని భావిస్తున్నారు.

# సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం

## 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

## ఢిల్లీలో మీడియాతో మంత్రులు భట్టి, పొన్నం

సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టులో వేసిన కేసును న్యాయస్థానం కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నాం.. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తాం.. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసింది.. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించాం.. 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టమైన వైఖరితో ఉన్నాం.. ఈ రిజర్వేషన్ల కోసం జీవో కూడా విడుదల చేశాం.. మా నిర్ణయానికి మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు. సుప్రీం తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ రిజర్వేషన్ల కల్పన కోసం అభిషేక్ మనుసింఘ్వి వాదనలు గట్టిగా వినిపించారన్నారు. అంతకు ముందు మాట్లాడుతూ...బీసీ రిజర్వేషన్ల కల్పనకు సుప్రీంకోర్టు అంగీకరిస్తుందని తమకు నమ్మకం ఉందని చెప్పారు. ఇందిరా సహానీ కేసు తీర్పు ఆధారంగా తెలంగాణలో రిజర్వేషన్లు కల్పించవచ్చన్నారు. సిపెక్ సర్వే ద్వారా సమగ్రమైన జన గణన వివరాల ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తున్నామని వెల్లడించారు. రిజర్వేషన్ల కల్పన కోసం హైకోర్టు, సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం వాదనలు వినిపిస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కాగా.. బీసీ రిజర్వేషన్‌పై సుప్రీం కోర్టులో జరిగే వాదనలు సందర్భంగా తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి కోర్టుకు హాజరయ్యారు. సుప్రీం తీర్పును మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. తెలంగాణ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట వ్యాప్తంగా ఇంటికి ఇంటికి సర్వే నిర్వహించామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. సబ్ కమిటీ ద్వారా సమీక్షించి క్యాబినెట్ అనుమతి తీసుకొని దాన్ని అసెంబ్లీలో పెట్టి అన్ని రాజకీయాల పార్టీల ఏకగ్రీవ నిర్ణయంతో చట్టాన్ని గవర్నర్‌కు పంపించామని తెలిపారు. గవర్నర్ రాష్ట్రపతికి పంపించారన్నారు. అయితే దీనిపై కొంతమంది వ్యక్తులు కోర్టుకు వెళ్తున్నారని మండిపడ్డారు. రాష్ట హైకోర్టులో వాదనలు జరిగాయని.. ఎన్నికల నోటిఫికేషన్‌కు వెళ్లొచ్చని చెప్పారని మంత్రి వెల్లడించారు. హైకోర్టులో ఈకేసుపై 8వ తేదీ విచారణ జరగాల్సి ఉందని.. ఈ లోపే వారు సుప్రీంకోర్టుకు వచ్చారన్నారు. న్యాయబద్ధంగా సుప్రీంకోర్టులో వాదనలు వినిపించామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఢిల్లీ వచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సుప్రీంలో కేసు ఉన్నందున ఈ క్రమంలో తెలంగాణ మంత్రులు భట్టి విక్రమార్క , పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి నిన్న రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని పిటిషన్ వేశారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారంటూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. గతంలో సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్ మించరాదంటూ ఇచ్చిన తీర్పుకు విరుద్ధమని పిటిషిన్ దాఖలైంది. జస్టిస్ విక్రమ్ నాథ్ ధర్మాసనం ముందు కేసు విచారణకు రాగా పిటిషన్‌ను ధర్మాసనం విచారించేందుకు తిరస్కరించింది. దీంతో మంత్రులు సుప్రీం నిర్ణయాన్ని స్వాగతించారు.

# మోగిన బీహార్ ఎన్నికల నగారా

## రెండు విడుతల్లో ఎన్నికల నిర్వహణ

## నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు

## నవంబర్ 14న కౌంటింగ్..అదేరోజు ఫలితాలు

## 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు

## ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు

## ఓటు వేయనున్న 7.43 కోట్ల మంది ఓటర్లు

## అందులో 3.92 కోట్ల పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు

## షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

బిహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 6, నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఈ మేరకు షెడ్యూల్ ఖరారు చేసింది. పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ సోమవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. బిహార్ లో మొత్తం 243 శాసనసభ స్థానాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది. బిహార్‌లో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్‌పై జ్ఞానేశ్ కుమార్ స్పందించారు ఎస్ఐఆర్ ముసాయిదాను ఆగస్టు ఒకటిన విడుదల చేశాం. దానిని అన్ని రాజకీయ పార్టీలకు అందజేశాం. అభ్యంతరాలు ఉంటే వ్యక్తం చేసే అవకాశం ఇచ్చాం. తుది జాబితాను సెప్టెంబర్ 30న ప్రకటించాం. ఇప్పటికీ అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తాం అని తెలిపారు. ఈ ఎన్నికలను ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని జ్ఞానేశ్ చెప్పారు. 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామన్నారు. 7.43 కోట్ల మంది ఓటు వేయనున్నారని, వారిలో 3.92 కోట్ల మంది పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు ఉన్నారని చెప్పారు. రద్దీ నిర్వహణ కోసం ఒక్కో బూత్‌లో 1200 మంది ఓటు వేసేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వేసే పక్రియను ఈ ఎన్నికలతోనే ప్రారంభిస్తున్నామని తెలిపారు. రెండు దశల్లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. నవంబర్ 22లోపు ఎన్నికల పక్రియ పూర్తి చేస్తామని సీఈసీ చెప్పింది. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని, ఆగస్టు 1న ఓటర్ల తుది జాబితా ప్రకటించామని సీఈసీ సభ్యులు తెలిపారు. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, ఓటర్ల జాబితాలో సవరణలకు ఇంకా అవకాశం ఉందని కూడా సీఈసీ తెలిపింది. నామినేషన్లకు 10 రోజుల ముందు కూడా.. ఓటరు జాబితాలో మార్పులు చేసుకోవచ్చని సూచించింది. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని,ఈసారి ఎన్నికల పక్రియ మరింత సులభతరం చేస్తున్నామని సీఈసీ వెల్లడించింది. బిహార్ ఎన్నికల కోసం 90,712 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ వెబ్‌క్యాస్టింగ్ ఉంటుందని సీఈసీ స్పష్టం చేసింది. బీహార్ మొదటి విడత ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 10న వస్తుంది. నామినేషన్ల దరఖాస్తుకు చివరి తేదీ అక్టోబర్ 17. నామినేషన్ ఉపసంహరణ గడువు అక్టోబర్ 20తో ముగుస్తుంది. నవంబర్ 6 తేదీన మొదటి విడత ఎన్నికలు జరుగుతాయి. ఇక, రెండో విడత ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 13న విడుదల చేస్తారు. నామినేషన్ల దరఖాస్తుకు అక్టోబర్ 20 చివరి తేదీ. నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 23 వరకూ అవకాశం ఉంటుంది. తుది దశ ఎన్నికల పోలింగ్ నవంబర్ 11న జరుగుతుంది. నవంబర్14న కౌంటింగ్ చేపట్టి అదేరోజు ఎన్నికల ఫలితాలు విడుదల చేస్తారు. వృద్ధులు, దివ్యాంగ ఓటర్లకు ఇంటి దగ్గరే ఓటింగ్ అవకాశం కల్పిస్తున్నామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఎలాంటి ఫిర్యాదుకైనా 1950 నెంబర్‌కు ఫోన్ చేసే అవకాశం ఉంటుందని, సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఎన్నికల సంఘం హెచ్చరించింది. బిహార్ ఎన్నికల నుంచి కొత్తగా 17 సంస్కరణలు తీసుకొస్తున్నామని కూడా చెప్పింది. ఈ సంస్కరణలను భవిష్యత్‌లో దేశవ్యాప్తంగా అమలుచేస్తామంది. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 14 లక్షల మంది కొత్త ఓటర్లని సీఈసీ చెప్పింది. ఇక నుంచి ఇ÷ఎంలపై అభ్యర్థుల కలర్ ఫొటోలు ఉంటాయని ఎన్నికల సంఘం తెలిపింది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంది. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకీ స్పష్టమైన ఆధిక్యం లభించలేదు. దీంతో జేడీయూ, భాజపా కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. కానీ, రెండేళ్లకే నీతీశ్ ఎన్డీయేను వీడి.. ఆర్జేడీ, కాంగ్రెస్‌తో మహాగఠ్‌బంధన్‌లో చేరి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, ఈ బంధమూ ఎంతోకాలం నిలవలేదు. 2024 జనవరిలో మహా కూటమిని వీడిన జేడీయూ మళ్లీ ఎన్డీయేతో కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దీంతో మరోసారి నీతీశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు.

# మీరు పనులు వదిలి వెళితే మేం చేస్తున్నాం

## మీరు బకాయిలు పెట్టిన డబ్బులు చెల్లిస్తున్నాం

## శరవేగంగా టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణం

## హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,అక్షరకలం ప్రతినిధి

మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మిస్టర్ హరీష్ రావు.. మీలాగా మాటలు కాదు, చేతల ప్రభుత్వం మాది అని విమర్శించారు. విద్యా, వైద్యానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తున్నాం అని, శంకుస్థాపన స్థాయిలో వదిలి వెళ్లిపోయిన హాస్పిటల్స్ ఈ 21 నెలల్లో వేగంగా నిర్మిస్తున్నాం అని అన్నారు. మీ ప్రభుత్వం 40 వేల కోట్ల బకాయి పెట్టిపోతే.. తాము చెల్లిస్తున్నాంఅని మండిపడ్డారు. నిత్యం మా ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నాను అని, రేయింబవళ్లు పనులు వేగంగా జరుగుతున్నాయని కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. 'సనత్ నగర్ టిమ్స్ అక్టోబర్ 31కి ప్రారంభిస్తామని ఇప్పటికే చెప్పాం. అల్వాల్ హాస్పిటల్ వద్ద 1000 మంది ఒకే షిఫ్టులో పని చేస్తున్నారు. వచ్చే మార్చి నాటికి పూర్తి చేస్తాం. ఎల్బీనగర్ వచ్చే జూన్ నాటికి అందుబాటులోకి తెస్తాం. నిమ్స్ హాస్పిటల్ 2 వేల కోట్లతో నిర్మిస్తున్నాం, వచ్చే డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం. వరంగల్ హాస్పిటల్ ఈ ఏడాది డిసెంబర్ నాటికి అందుబాటులోకి తెస్తాం. ఎలక్షన్స్ వచ్చాయి కాబట్టి రాజకీయం కోసం పొలిటికల్ విజిట్స్ చేశారు. ప్రజల మేలు కోసం మేము చిత్త శుద్ధితో పనిచేస్తున్నాం' అని హరీష్ రావును ఉద్దేశించి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల నూతన భవనంను మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 'సుమారు 8 కోట్ల వ్యయంతో కార్పొరేట్ స్థాయి హంగులతో ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల నిర్మించాం. త్వరలో డిజిటల్ క్లాస్‌తో పాటు ఏసీ రూంలు ఏర్పాటు చేయనున్నాం. ఈ పాఠశాల తెలుగు రాష్టాల్లో కెల్లా బెస్ట్ మోడల్ స్కూల్‌గా నిలవనుంది. విద్యకు మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. ప్రపంచంతో పోటీ పడే విధంగా సీఎం రేవంత్ రెడ్డి గారు, మా క్యాబినెట్ అంతా కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించాలని నిర్ణయించాం. 20 వేల కోట్లతో అన్ని నియోజకవర్గాల్లో ఈ అధునాతన రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మిస్తున్నాం. నల్గొండలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్లాబ్ లెవల్ వరకు వచ్చింది. ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాలను ఇంత చక్కగా నిర్మించేందుకు కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, జిల్లా కలెక్టర్ హరి చందన, ఆర్ అండ్ బీ అధికారులు, నిర్మాణ సంస్థకు నా శుభాకాంక్షలు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు నా శుభాశీస్సులు' అని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు.



# కురుపాం ఘటన ప్రభుత్వం నిర్లక్ష్యమే

### కూటమి ప్రభుత్వమే ఇందుకు బాధ్యత వహించాలి

### ఒక్కో కుటుంబాలకు 50 లక్షల పరిహారం చెల్లించాలి

### పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్

**విజయవాడ**



కురుపాం గిరిజన గురుకులంలో కలుషిత నీరు తాగి ఇద్దరు విద్యార్థినులు మరణించిన ఘటనపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. పాలనా వైఫల్యంతో ముక్కు పచ్చలారని బిడ్డలను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 128 మంది గిరిజన బిడ్డలు ఆస్పత్రుల పాలయ్యారంటే ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమేనని విమర్శించారు. చనిపోయిన బిడ్డల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గిరిజన బిడ్డల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలని కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ?గిరిజన బిడ్డలు ఏం తింటున్నారో చూసే పర్యవేక్షణ ఈ ప్రభుత్వానికి అసలే లేదని విమర్శించారు. సంక్షేమ బడుల్లో తాగేందుకు గుక్కెడు మంచినీళ్లు కూడా లభించడం లేదని చెప్పు కొచ్చారు. గిరిజన బిడ్డల కడుపునకు బుక్కెడు అన్నం పెట్టడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి గిరిజన బిడ్డల సంక్షేమం పట్టదా అని ప్రశ్నించారు వైఎస్ షర్మిల.అత్యవసర వార్డుల్లో చికిత్స పొందుతున్న బిడ్డలకు మెరుగైన వైద్యం అందేలా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ ఘటన మరోచోట పునరావృతం కాకుండా ఉన్నత స్థాయి కమిటీ వేసి విచారణ జరుపాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని రోగాలపై నెట్టి తప్పుకుందామని చూస్తే ఊరుకునేది లేదని చెప్పుకొచ్చారు. గిరిజన బిడ్డలపై కూటమి ప్రభుత్వానికి అంత చిన్నచూపు ఎందుకని ప్రశ్నించారు. అవి వసతి గృహాలు కాదని.. సమస్యలకు లోగిళ్లని విమర్శించారు. ?గురుకులాల పేరు చెబితేనే బిడ్డలు వణుకుతున్నారంటే అక్కడ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోందని షర్మిల విమర్శించారు.

# తారా జువ్వలా దూసుకెళ్తున్న బంగారం ధరలు

### 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,420

### కిలో వెండి సుమారు రూ.1.54 లక్షలకు చేరిక

**న్యూఢిల్లీ,**



బంగారం ధర రోజురోజుకూ దూసుకెళ్తోంది. రోజుకో కొత్త రికార్డు సృష్టిస్తూ అందనంత ఎత్తుకు చేరుకుంటోంది. ట్రంప్ టారిఫ్‌లు, అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులు, కేంద్రీయ బ్యాంకుల కొనుగోళ్లు కలిసి పుత్తడికి ఇన్నాళ్లు డిమాండ్ పెంచగా.. తాజాగా అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ ఇంకా కొనసాగుతుండడంతో బంగారం ధరకు పట్టపగ్గాల్లేకుండా పోయింది. దీంతో అంతర్జాతీయ విపణిలో ఔన్సు ధర 4 వేల డాలర్ల దిశగా పయనిస్తోంది. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగా పసిడి ధర సరికొత్త రికార్డులను తిరగరాస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర సోమవారానికి 3935 డాలర్లకు చేరింది. డాలర్ విలువ రూ.88.79 కావడంతో దీని ధర ఎక్కువగా ఉంది. ఈ ధరలను అనుసరించి హైదరాబాద్‌లో 24 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,420కి చేరుకుంది. 22 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,10,700 పలుకుతోంది. ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందదన్న అంచనాలు, డాలర్ ఇండెక్స్ క్షీణించడం, అమెరికా బాండ్ల రాబడి పడిపోవడం వంటివి ఇప్పటికే బంగారానికి డిమాండ్ పెంచాయి. మరోవైపు భౌగోళిక అనిశ్చిత పరిస్థితుల కారణంగా డాలర్‌కు బదులు కేంద్ర బ్యాంకులు పసిడి నిల్వలను పెంచుకుంటూ ఉండడం మరో కారణమని అనలిస్టులు చెబుతున్నారు. అటు కిలో వెండి ధర కూడా రూ.లక్షన్నర దాటింది. హైదరాబాద్ మార్కెట్‌లో ప్రస్తుతం కిలో వెండి సుమారు రూ.1.54 లక్షలుగా ఉందని బులియన్ వర్గాలు పేర్కొన్నాయి. బంగారం ధర ఈ స్థాయిలో పెరుగుతుండడంతో సామాన్యులు బంగారం కొనేందుకు వెనకాడుతున్నారు. దీంతో క్రయవిక్రయాలు చాలా వరకు తగ్గాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. ప్రత్యామ్నాయంగా ఇతర ఆభరణాల వైపు మగువలు మొగ్గుచూపు తున్నారని చెబుతున్నారు. పసిడి ధర తాజా దూకుడుకు అమెరికా షట్‌డౌన్ ఆజ్యం పోసింది. అమెరికన్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి డేటా ఏదీ అందుబాటులో లేకుండా పోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తన మానిటరీ పాలసీ నిర్ణయాలకు కూడా ఈ డేటానే కీలకం. ఇంకా ఎన్నాళ్లీ అనిశ్చితి కొనసాగుతుందనే దానిపై స్పష్టత లేకపోవడంతో పుత్తడికి తాజాగా మరింత డిమాండ్ పెరుగుతోంది.

# కడప జిల్లాలో మరోమారు భారీ వర్షం

### మైదుకూరు ప్రాంతంలో నీట మునిగిన పంటలు

### పంట నీట మునగడంతో ఉల్లి రైతుల ఆందోళన

**కడప,**

మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం తెల్లవారుజాము నుండి పడినటువంటి అధిక వర్షానికి వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పంటలు నీట మునగడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఉల్లి పంట సాగు చేసిన రైతులు ధరలు లేక ఒకవైపు అల్లాడుతున్నారు. ప్రస్తుతం తిరిగి వర్షానికి నీట మునగడంతో ఉల్లి గడ్డలు మాత్రం పనికిరావని దిగాలు చెందుతున్నారు. గత వారం రోజుల నుండి మినుము, వేరు శనగ, మొక్కజొన్న వంటి ఆరుతడి పంటలు సాగు చేసిన రైతుల పంటల పొలాల్లో నీరు అధికంగా వచ్చి చేరిందని విత్తనాలు దెబ్బతింటాయని ఆందోళన చెందుతున్నారు. సోమవారం తెల్లవారుజాము నుండి పడిన వర్షం వలన మైదుకూరు మండల పరిధిలోని తిప్పిరెడ్డిపల్లె, గంజికుంట, ఉత్సలవరం, వనిపెంట, చాపాడు మండల పరిధిలోని ద్వారకానగరం ,జడ్జిగారి కొట్టాలు గ్రామాల పరిధిలో గత వారం రోజులుగా సాగుచేసిన పంటలు నేలపాలయ్యాయి. సాగు ఖర్చులు పెరిగి వ్యవసాయం భారం అవుతుందని దానికి తోడు ప్రకృతి వైపరీత్యాల వలన విత్తనాలు, ఎరువులు దెబ్బతింటుండడంతో అధిక భారం అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది ఉల్లి సాగు చేసిన రైతులు ధరలు లేక అల్లాడుతున్నారు. ప్రస్తుతం క్వింటా రూ.500 కు నామమాత్రంగా కొనుగోలు చేపడుతున్నారు. ప్రస్తుతం వర్షం పడడంతో ఉల్లిగడ్డలను సేకరించేవారు కనిపించే పరిస్థితి లేదని రైతులు పేర్కొంటున్నారు. వర్షానికి దెబ్బతిన్న పంటలను గుర్తించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# సుప్రీం తీర్పుతో కాంగ్రెస్ తొలి విజయం

### 42శాతం రిజర్వేషన్లను ఎవరూ ఆపలేరు

### బిజెపి, బిఆర్ఎస్‌లను ప్రజలు నమ్మడం లేదు

### జనగామ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి

**జనగామ,**

బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టేయడాన్ని జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి స్వాగతించారు. ఇది స్థానిక ఎన్నికల్లో రేవంత్ సర్కార్ సాధించిన తొలి విజయమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలు అయిన పిటీషన్లను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. సోమవారం విచారణలో భాగంగా పిటిషన్ ను కొట్టివేసింది న్యాయస్థానం. ఈ కేసు హైకోర్టులో విచారణ జరుగుతుందని.. అక్కడే తేల్చుకోవాలని స్పష్టం చేసింది సుప్రీంకోర్టు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు నిర్ణయంపై స్పందించారు ఆయన స్పందించారు. కోటాపై సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ప్రతాపరెడ్డి అన్నారు. 42శాతం బిసి కోటాపై ప్రభుత్వ కట్టుబడి ఉన్నదని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు తీసుకొచ్చి జీవో కూడా ఇచ్చిందని అన్నారు. బీసీ కోటాపై అన్ని ఆలోచించే ప్రభుత్వం సజావుగా నిర్ణయం తీసుకుందని అన్నారు. అయితే కొందరు కావాలనే కోర్టులకు వెళుతున్నారని అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రజల భాగస్వామ్యంతోనే బీసీ కోటా సాధ్యమని సిఎం రేవంత్ ఎప్పుడో అన్నారని గుర్తు చేశారు. కోటాపై వ్యతిరేక పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. బీసీలకు 42 శాతం కోటా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని స్పష్టం చేశారు. సుప్రీం కోర్ట్ తీర్పు శుభ పరిణామని.. 42 శాతం బిసి రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టు లో వేసిన కేసును కోర్టు కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బిసి లకు రిజర్వేషన్లు ఇచ్చే విశయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తుందని అన్నారు.ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బిసి రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసిందని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లు బిసి రిజర్వేషన్లు అమలు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నామని..బిసిలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు అన్ని వర్గాలు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అతిపెద్ద విజయం సాధించబోతోందని అన్నారు. బిఆర్ఎస్, బిజెపిలను ప్రజలు నమ్మడం లేదన్నారు.

# కంచరపాలెంలో దొంగల బీభత్సం

### బంగారం,నగదు దోచుకున్న దొంగలు

**విశాఖపట్నం,**

విశాఖపట్నంలో భారీ చోరీ జరిగింది. నగరంలోని రెడ్డి కంచరపాలెంలో దొంగలు బీభత్సం సృష్టించారు. జాతీయ రహదారి సమీపంలో ఉన్న ఇంట్లోకి దుండగులు చొరబడి 12 తులాల బంగారం, రూ.3లక్షల నగదు, కారుతో పరారయ్యారు. ఆదివారం అర్ధరాత్రి దాటాక ఒంటి గంట సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇంట్లో ఉన్న వృద్ధురాలు, ఆమె మనవడి కాళు ,, చేతులు కట్టేసి దోపిడీకి పాల్పడ్డారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. దొంగలు తీసుకెళ్లిన కారును మారికవలస వద్ద గుర్తించారు. దుండగల ఆచూకీ కోసం చోరీ జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

# మొయినాబాద్ చెర్రీవోక్స్ ఫాంహౌస్ కేసు

### ట్రాప్‌హౌజ్ పార్టీపై పోలీసుల ముమ్మర దర్యాప్తు

**వికారాబాద్,**

మొయినాబాద్ చెర్రీవోక్స్ ఫాంహౌస్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ట్రాప్ హౌస్ పార్టీలో ఆర్గనైజర్లు, డీజే ప్లేయర్లు సహా 65 మంది పాల్గొన్నట్లు గుర్తించారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సమాచారంతో 59 మంది యువతి, యువకులు పార్టీకి వచ్చారు. 22 మంది మైనర్లు ఈ పార్టీలో పాల్గొన్నారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఆరుగురిపై కేసులు నమోదు చేశారు. ఇషాన్ అనే యువకుడు పార్టీ నిర్వహించినట్లుగా గుర్తించారు. ఇషాన్ ఇటీవలే కెనడా నుంచి హైదరాబాద్‌కు వచ్చాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రాప్‌హౌస్ పేరిట పేజీ క్రియేట్ చేశాడు. అక్టోబర్ 4న చెర్రీవోక్స్ ఫాంహౌస్‌లో పార్టీ నిర్వహించాడు. ఒక్కరికైతే రూ.1,600, జంటగా వస్తే రూ.2,800గా ధర నిర్ణయించాడు. ఇన్‌స్టాలో ఇది చూసిన మైనర్లు పార్టీకి సిద్ధమయ్యారు. మత్తులో జోగుతున్న సమయంలో రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు దాడులు నిర్వహించారు. పార్టీలో పాల్గొన్న వారికి నిర్వహించిన డ్రగ్ పరీక్షలో ఇద్దరు మైనర్లు గంజాయి తీసుకున్నట్టు నిర్ధరణ అయింది. ఆరుగురు నిర్వాహకులను, 6 విదేశీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని మొయినాబాద్ ఠాణాలో అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

### హైదరాబాద్ పాతబస్తీ విద్యార్థి దుర్మరణం

**హైదరాబాద్,**

అమెరికాలో హైదరాబాద్‌కు చెందిన మరో వ్యక్తి మృతిచెందారు. మూడు రోజుల క్రితం డల్లాస్‌లో దుండగుడి కాల్పుల్లో మీర్‌పేట వాసి పోలే చంద్రశేఖర్ మరణించిన విషయం తెలిసిందే. తాజాగా చికాగోలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చంచల్‌గూడకు చెందిన షెరాజ్ మెహతాబ్ మొహమ్మద్ (25) చనిపోయారు. ఆదివారం ఇల్లినాయిస్ ఈవెన్‌స్టన్ వద్ద జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే మరణించినట్లు తెలుస్తున్నది. విషయం తెలుసుకున్న అతని కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఉన్నత అవకాశాల కోసం తమ కుమారుడు అమెరికాకు వెళ్లి చనిపోయాడంటూ షెరాజ్ తండ్రి అల్తాఫ్ మొహమ్మద్ కన్నీటిపర్యంతమయ్యారు. మృతదేహాన్ని ఇక్కడికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. చంద్రశేఖర్ చనిపోయాడన్న వార్త తెలిసి 48 గంటలు గడువకముందే అమెరికాలో మరో హైదరాబాదీ మృతిచెందడం గమనార్హం. కోటి ఆశలతో ఉన్నత చదువులు చదివేందుకు అమెరికా వెళ్లిన హైదరాబాద్ విద్యార్థి విగతజీవిగా మారాడు. తమ కుటుంబంలో వెలుగు నింపుతాడనుకున్న కుమారుడి మృతితో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. హైదరాబాద్‌లో బీడీఎస్ చదివి ఎండీఎస్ చదివేందుకు అమెరికా వెళ్లిన మీర్‌పేట వాసి పోలే చంద్రశేఖర్(27) డాలస్‌లో దుండగుడి కాల్పుల్లో మరణించాడు. ఫుల్‌టైమ్ జాబ్ కోసం వెతుక్కుంటూనే డాలస్‌లోని గ్యాస్ ఫిలింగ్ స్టేషన్‌లో పార్ట్‌టైమ్ జాబ్ చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి విధుల్లో ఉన్న సమయంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి(నల్లజాతీయుడు) అకస్మాత్తుగా వచ్చి, కాల్పులు జరిపినట్టు తెలిసిందని చంద్రశేఖర్ తల్లిదండ్రులు చెప్తున్నారు. దీంతో తమ కుమారుడు అక్కడికక్కడే మృతి చెందాడని యూఎస్ అధికారులు సమాచారం ఇచ్చారని తెలిపారు. ఘటనపై అమెరికాలోని తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేసి, దర్యాప్తు వేగవంతం చేయాలని కోరినట్టు చెప్పారు. పెద్ద చదువులు చదువుకొని గొప్పగా తిరిగి వస్తారనుకున్న తమ కుమారులు విగతజీవులుగా మారడంతో ఇరు కుటుంబాలు కన్నీరుమున్నీరయ్యాయి.

# హైదరాబాద్‌లో ఎండావాన పరిస్థితి

### పలు చోట్ల ఉదయం వర్షం

**హైదరాబాద్,**

హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వింత పరిస్థితి నెలకొంది. ఒకే సారి ఎండ, వాన జనాల్ని ఆశ్చర్యపరిచాయి. ఓ ప్రాంతంలో ఎండ, మరో ప్రాంతంలో వర్షం కురిసింది. ఉదయం పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. సాధారణంగా వాన పడుతున్నపుడు ఎండ ఉండదు. ఒక వేళ ఎండ కొట్టినా కొన్ని నిమిషాల్లోనే మబ్బులు కమ్మేస్తాయి. కానీ, సోమవారం ముందెన్నడూ లేని విధంగా ఓ వైపు వాన పడుతుంటే మరో వైపు ఎండకాసింది. అది కూడా గంటకు పైగా ఈ వింత పరిస్థితి చోటు చేసుకుంది. దీంతో జనం ఆశ్చర్యపోయారు. ఆ దృశ్యాన్ని యువత తమ ఫోన్లలో ఫొటోలు, వీడియోలు తీసుకున్నారు. మరోమారు గ్రేటర్ హైదరాబాద్ వర్షంతో తడిసి ముద్దయింది.



ఫిలింనగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, మణికొండ, దిల్‌సుఖ్ నగర్, యూసఫ్ గూడ, అబిడ్స్, ఖైరతాబాద్, బోరబండ తదితర ప్రాంతాలలో వర్షం పడుతోంది. మరోవైపు.. యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. రుద్రవెల్లి వద్ద లో లెవెల్ బ్రిడ్జిపై నుంచి మూసీ వరద ప్రవహిస్తోంది. మూసీ వరద ప్రవాహంతో భూదాన్ పోచంపల్లి – బీబీనగర్ మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి.

# పెట్రోల్ బంకు వద్ద కారులో మంటలు

### అప్రమత్తం అయి

### మంటలు ఆర్పిన సిబ్బంది

హైదరాబాద్,


హైదరాబాద్ పంజాగుట్టలో పెద్ద ప్రమాదం తప్పింది. పెట్రోల్ బంకులో కారులు సడెన్ గా మంటలు చెలరేగటంతో ఒక్కసారిగా హైటెన్షన్ వాతావరణం నెలకొంది. వెంటనే అలర్ట్ అయిన సిబ్బంది మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. సోమవారం పెట్రోల్ కొట్టించడానికి వచ్చిన కార్ లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. వెంటనే స్పందించిన పెట్రోల్ పంపు సిబ్బంది.. అగ్నిమాపక యంత్రాలతో మంటలను ఆర్పేశారు. దీంతో పెట్రోల్ బంకుకు ప్రమాదం తప్పటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన సమయంలో కారులో ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. పెట్రోల్ బంక్ లో ఉన్న కార్ లో మంటలు రావడంతో సిబ్బంది, వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. మంటలను చూసి వాహనదారులు దూరంగా పరిగెత్తారు. మంటలను ఆర్పిన వెంటనే కార్ ను పెట్రోల్ బంక్ నుండి బయటికి తీసుకెళ్లారు. పంజాగుట్ట లోని ఎర్రమంజిల్ లో ఉన్న పెట్రోల్ బంకులో ఈ ప్రమాదం జరిగింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# కరూర్ లాంటి ఘటనలు ఆపలేమా ?

దేశంలో రాజకీయ పార్టీల కార్యకలాపాలు నానాటికీ శృతి మించుతున్నాయి. ప్రజల ప్రాణాలంటే లెక్క లేకుండా పోయింది. ప్రజలను ఏమార్చడం, సెంటిమెంట్లను రెచ్చగొట్టడం, అధికారం సంపాదించడం అలవాటు చేసుకున్నారు. ఈ క్రమంలో రాజకీయ పార్టీల విన్యాసాలు ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నాయి. కరూర్ ఘటనపై మద్రాస్ హైకోర్టు సిట్‌ను వేసింది. దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలికి తీసినా అందుకు కారకులైన ఆ పార్టీ వారిమీద ఎలాంటి చర్యలు ఉంటాయన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. గతంలో ఇలాంటి ఘటనలు చూశాం. ఎపిలో చంద్రబాబు హయాంలో గోదావరి పుష్కరాల సందర్భంగా పదుల సంఖ్యలో చనిపోయారు. జగన్ మొన్నటికి మొన్నర్యాలీలో ఒకరిద్దరు చనిపోయారు. రాజకీయ నేతల హత్యలుగా వీటిని పరిగణించి చర్యలు తీసుకుని ఉంటే కరూర్ ఘటన జరిగివుండేది కాదు. భారీగా బహిరంగ సభలు నిర్వహించడం, ర్యాలీలు చేపట్టడం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయి. అయినా ఆయా పార్ఈల నేతల్ల్లో కించిత్తు కూడా పశ్చాత్తాపం లేదు. తమిళనాడు కరూర్‌లో టివికె నాయకుడు, సినీ నటుడు విజయ్ సభలో చోటుచేసుకున్న మహా విషాదం మాటలకందనిది. నిర్వాహకుల భద్రతా లోపాలే తొక్కిసలాటగా మారి 41 మంది ప్రాణాలను బలిగొనడం ఏమాత్రం క్షంతవ్యం కాదు. ఇలాంటి ర్యాలీలు చేపట్టి ఏం ఉద్దిరిస్తారన్నది ప్రజలు కూడా ఆలోచించాలి. వీరంతా మన ఓట్లను కొల్లగొట్టే యంత్రాలని గుర్తించాలి. మనదగ్గర ఓటు ఆయుధం ఉందని గుర్తించి మసలుకోవాలి. నటుడు విజయ్‌ను చూడడానికి వచ్చిన 41మంది చనిపోతే ఆ కుటుంబాలు ఏం కావాలి. తీవ్రంగా గాయపడిన 80 మందిలో ఐదుగురి పరిస్థితి నేటికీ విషమంగానే ఉంది. ప్రాణాలు కోల్పోయిన, గాయపడిన వారంతా అణగారిన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారే. వారిని ఆదుకునేందుకు ఎలాంటి ప్రణాళిక ఉందో చెప్పడం లేదు. వారి కుటుంబాలకు భరోసా ఎవరు ఇస్తారో చెప్పడం లేదు. పోలీసులు ఇలాంటి ర్యాలీలకు అనుమతి ఇచ్చేముందు ఎందుకు ఆలోచించరన్నది కూడా ముఖ్యమే. హీరో విజయ్ వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల కోసం ఈ నెల 13 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వీకెండ్ రోడ్ షోలు ప్రారంభించారు. విజయ్ ను చూసేందుకు అత్యధిక సంఖ్యలో సభలకు తరలివస్తున్నారు. వారికి తగిన భద్రత కల్పించడం, వారు ఇళ్లకు క్షేమంగా చేరుకునేలా ఏర్పాట్లు చేయడం నిర్వాహకుల బాధ్యత. అలాంటి బాధ్యతలను గాలికి వదిలేయడంతో తొక్కిసలాట ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తమ పార్టీపై పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారంటూ టివికె పార్టీ చేస్తున్న వాదనలో నిజం లేదు. ఎందుకంటే ఇలాంటి ర్యాలీలు నిర్వహించి ఏం చేస్తారన్నది చెప్పాలి. తగిన భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని, ఆస్తుల విధ్వంసం చేస్తున్న వారిపై నిర్వాహకులకు నియంత్రణ ఉండటం లేదంటూ తమిళనాడు ప్రభుత్వం మద్రాసు హైకోర్టులో నాలుగు రోజుల క్రితమే వాదనలు వినిపించాయి. ఆస్తినష్టం జరగకుండా ముందస్తుగా సభల నిర్వాహకుల నుంచి డిపాజిట్లు వసూలు చేయాలంటూ హైకోర్టు ఆదేశించింది. బహిరంగ సభలు, ఊరేగింపులు తదితర సందర్భాల్లో మార్గదర్శకాలపై నివేదిక సమర్పించాలంటూ ధర్మాసనం ఆదేశించినా, సరైన జాగ్రత్తలు తీసుకోలేదనడానికి కరూర్ ఉదంతమే సాక్ష్యం. కరూరులో అభిమానులు రాత్రి 7.30 గంటలకు విజయ్ వచ్చేవరకూ ఎండలో, కనీసం తాగునీళ్లిచ్చే దిక్కులేక, ఆహారం లేక అలమటించాల్సి వచ్చింది. 10 వేల మంది సభకు వస్తారని నిర్వాహకులు అనుమతి తీసుకుని, 30 వేల మందికిపైనే మూడు జిల్లాల నుంచి సమీకరించారు. విజయ్ ను దగ్గర నుంచి చూడాలంటూ కొందరు అభిమానులు చెట్టు ఎక్కగా, ఆ చెట్టు కొమ్మ విరిగిపడటమే తొక్కిసలాటకు కారణమని చెబుతున్నారు. నీరసంగా ఉన్న అభిమానుల కోసం విజరు తన కాన్వాయ్ నుంచి నీళ్ల సీసాలు విసరడం, కొందరు అత్యుత్సాహంతో కాన్వాయ్ వద్దకు తోసుకెళ్లడమూ గందరగోళానికి కారణమైందంటున్నారు. భారీ సంఖ్యలో అభిమానులు చేరుకోవడం, నిర్వాహకులు, స్థానిక అధికారుల మధ్య గందరగోళం, నిర్వహణాలోపమే ఘటనకు ప్రధాన కారణం. వెనువెంటనే సంఘటనా స్థలానికి సిఎం వచ్చి, పరామర్శించడం, ప్రభుత్వ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించడం, మృతదేహాలకు వెంటనే పోస్టుమార్టం నిర్వహించి కుటుంబాలకు అందించడం, నష్టపరిహారం ప్రకటించడం ఉపశమనం కలిగించేవే! రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటిస్తోంది. పరిహారం ప్రకటించిన విజయ్ బాధిత కుటుంబాలను పరామర్శించ కుండా వెనుదిరగడమూ చర్చనీయాంశమైంది. దీనిని మద్రాస్ హైకోర్టు



కూడా తప్పు పట్టింది. ఇక వారే సిబిఐ విచారణ కోరడం మరీ దారుణం. ఆయన కానీ, వారి పార్టీ నాయకులు గానీ క్షతగాత్రులకు వైద్యమందించిన ఆసుపత్రులకైనా వెళ్లకపోవడం శోచనీయం. రాజకీయ సభలైనా, మతపరమైనవైనా, ఏ కార్యక్రమమైనా? అక్కడికి వచ్చే ప్రజల ప్రాణాలను కాపాడి, క్షేమంగా ఇళ్లకు చేర్చాల్సిన బాధ్యత నిర్వాహకులదే. ఇరుకుగా ఉండే ప్రదేశాలను జనాకర్షణ కలిగిన నేతల భారీ సభల కోసం, రోడ్‌షోల కోసం వినియోగించకుండా, విశాల ప్రదేశాల్లోనే సభలు నిర్వహించేలా చూడటం అవసరం. పదుల సంఖ్యలో అమాయక ప్రజల మరణానికి కారణమైన ఇటువంటి తొక్కిసలాట ఘటనల సందర్భంగా జరిగిన నిర్వహణ వైఫల్యాలు, పాలనా యంత్రాంగం లోపాలు వంటివి సమీక్షించి, తగు చర్యలు తీసుకోవడం ద్వారా ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. మద్రాస్ హైకోర్టు సూచనల మేరకు ఇలాంటి ర్యాలీలపై నిషేధం విధించాలి. అప్పుడే కొంతవరకైనా మేలు కలుగుతుంది. జనాలు కూడా వేలం వెర్రిలాగా ర్యాలీలకు, సభలకు వెళ్లకుండా ఉండడం కూడా మంచిది.

# ట్రంప్ చర్యలతో అప్రమత్తంగా ఉండాల్సిందే

### ప్రత్యమ్నాయ రంగాలపై దృష్టి సారించాలి

### చైనాకు విమాన సర్వీసుల ప్రారంభం శుభసూచకం

**న్యూఢిల్లీ,**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పుణ్యమా అని అనేక అనూహ్య ఘటనలు జరుగుతున్నాయి. ముఖ్యంగా భారత్ అనేక పాఠాలు నేర్చుకోవాల్సి ఉంది. ట్రంప్ ఏ రోజు ఎలాంటి ఆంక్షలు తెస్తారో తెలియకుండా ఉంది. మేకిన్ ఇండియా అంటున్న భారత్ ప్రధాని అందుకు తగ్గట్లుగా కార్యాచరణకు దిగాలి. స్వయం సమృద్ధి సాధించేలా ప్రయత్నాలు ప్రారంభించాలి. ముఖ్యంగా యువత ఊనైపుణ్యలకు పదను పెట్టాలి. ఇకపోతే దాదాపు ఐదేళ్ల తర్వాత అక్టోబర్ 26 నుండి భారత్– చైనాల మధ్య విమాన రాకపోకల పున:ప్రారంభానికి కేంద్రం గ్రీన్ సిగల్ ఇచ్చింది. ఈ విషయాన్ని తాజాగా ఓ సీనియర్ ప్రభుత్వాధికారి వెల్లడించారు. శీతాకాలం ప్రారంభమయ్యే కాలంలో భారత్– చైనాల మధ్య నేరుగా విమాన రాకపోకల్ని అక్టోబర్ 26 నుండి పున:ప్రారంభించడానికి అంగీకరించినట్లు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది. మరోవైపు అక్టోబర్ 26 నుండి కోల్‌కతా– గ్వాంగ్‌జౌ రోజువారీ సేవలను ప్రారంభించనున్నట్లు ఇండిగో విమానయాన సంస్థ తెలిపింది. ఇరు దేశాల మధ్య నియంత్రణ ఆమోదాలు అమల్లోకి వచ్చిన తర్వాత న్యూఢిల్లీ నుండి చైనాకు రోజువారీ విమాన సేవలను అందుబాటులోకి తేనున్నట్లు ఇండిగో తెలిపింది. చైనా సదరన్ ఎయిర్‌లైన్స్, సిచువాన్ ఎయిర్‌లైన్స్‌లు కార్గో విమానాలకు అనుమతి కోరాయి. భారతీయ విమానయాన సంస్థలు ఇరు దేశాల మధ్య సేవల్ని కొనసాగించడానికి ఒప్పందానికి కట్టుబడి ఉన్నాయి. ప్రస్తుత ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం ఆరు గమ్యస్థానాలకు చేరుకోవడానికి వీలుకల్పిస్తుంది. అయితే వారంలో 42 విమానాల కంటే ఎక్కువ నడపకూడదని ఒప్పందంలో ఉంది. చైనా విమానాలు ప్రతివారం 42 విమానాలను నడుపుతున్నాయి. వాటిలో ఎయిర్ చైనా (బీజింగ్– ముంబై) వారానికి నాలుగుసార్లు, బీజింగ్ –ఢిల్లీకి ఐదుసార్లు సార్లు ప్రయాణీకుల రాకపోకల్ని కొనసాగిస్తున్నాయి. చైనా సదరన్ ఎయిర్‌లైన్స్ ఢిల్లీ–గ్వాంగ్‌జౌకు రోజుకు రెండుసార్లు సర్వీసుల్ని కొనసాగిస్తుంది. చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ వారానికి ఎనిమిది, వాటిలో రోజువారీ ఢిల్లీ– షాంఘై విమానాలను నడుపుతుంది. షాన్డాంగ్ ఎయిర్‌లైన్స్ కున్మింగ్ నుండి ఢిల్లీకి వారానికి నాలుగుసార్లు విమానాలను నడుపుతుంది. రువాండాకు చెందిన రువాండ్ ఎయిర్‌లైన్స్ కూడా వారానికి మూడుసార్లు గ్వాంగ్జౌ– ముంబైల మధ్య విమాన సర్వీసుల్ని కొనసాగిస్తుంది. భారతీయ విమానయాన సంస్థల్లో ఒకటైన ఎయిర్ ఇండియా న్యూఢిల్లీ నుండి వారానికి ఐదుసార్లు షాంఘైకి విమానాలను నడుపుతుంది. ఇండిగో కూడా చెంగ్డు– ఢిల్లీ, గ్వాంగ్జౌ– కోల్‌కతాల మధ్య రోజువారీ విమానలను నడిపింది. ఈ నేపథ్యంలో ప్రయాణీకుల, కార్గో విమానాల కోసం ఐదు చైనా ఎయిర్‌లైన్స్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ)ని సంప్రదించాయి. ఃూగా, విమానాల రాకపోకలు పున:ప్రారంభించడానికి ఇక ఆలస్యం చేయకూడదని భారత్– చైనా నేతలు కోరుకుంటున్నారని ప్రభుత్వాధికారి పేర్కొన్నారు. ఇక ఇరు దేశాల మధ్య సంబంధాలు బలోపేతం చేసుకోవడానికి, ప్రభుత్వ వ్యూహంలో భాగంగా ఈ సంవత్సరం ప్రారంభం నుండి రెండు దేశాలు సాంకేతికస్థాయి చర్చలు జరుపుతున్నాయని, ఇందులో విమాన సేవా ఒప్పందం కూడా ఉందని భారత విదేశాంగశాఖ గురువారం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఇండిగోతోపాటు, ఎయిర్ ఇండియా కూడా ఈ ఏడాది చివరి నుంచి షాంఘైకి విమాన సర్వీసులను ప్రారంభించాలని యోచిస్తోంది. ఇక ఆకాశ విమానయాన సంస్థ కూడా అదే ఆలోచనలో ఉంది. చైనా నుంచి భారత్‌కు చేరే ప్రయాణీకుల కోసం చైనా కూడా షాంఘై –ఢిల్లీ (వారానికి ఐదు విమానాలు) విమాన సర్వీసులను ప్రారంభించింది. వీటికి డిజిసిఎ అనుమతినిచ్చింది. ప్రయాణీకుల విభాగంలో ఎయిర్ చైనా, షాన్డాంగ్‌లు దరఖాస్తు చేసుకున్నాయి. వీటితోపాటు ఇతర విమానయాన సంస్థలు కూడా దరఖాస్తు చేసుకున్నాయి.

# జపాన్ తొలి మహిళా ప్రధానిగా తకైచి

### ఆమె ఎన్నికల లాంఛనమే అంటున్న పరిశీలకులు

**న్యూఢిల్లీ,**

జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు. తాజా రాజకీయ పరిస్తితుల్లో ఆమె ఎన్నిక లాంఛనమే కానుంది. పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలిగా సనై తకైచి ఎన్నికయ్యారు. ఈక్రమంలో తదుపరి ప్రధానిగా తకైచి బాధ్యతలు తీసుకునేందుకు మార్గం సుగమమైంది. దీంతో జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు. ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంటు ఎగువ సభలో అధికార పార్టీ మెజార్టీని సాధించలేకపోయింది. దీనికి ముందు దిగువ సభలో కూడా మెజార్టీ కోల్పోయింది. దీంతో ఇషిబాపై ఒత్తిడి పెరగ్గా.. ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈక్రమంలోనే శనివారం పార్టీలో ఎన్నికలు జరగ్గా.. మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమితో పాటు మరో ముగ్గురు అభ్యర్థులను ఓడించి తకైచి విజయం సాధించారు. ఇక, దేశ తదుపరి ప్రధానిని ఎన్నుకునేందుకు జపాన్ పార్లమెంటు అక్టోబరు 15న ఓటింగ్ నిర్వహించనున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ తెలిపింది. తాజాగా మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమిని ఆమో ఓడించారు. 64 ఏళ్ల తకైచి 1993లో పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఎల్‌డీపీలో ఆర్థిక భద్రత, అంతర్గత వ్యవహారాలు, లింగ సమానత్వ మంత్రితో సహా పలు కీలక పదవుల్లో పనిచేశారు. ఈ గెలుపు తనకు సంతోషం ఇవ్వడం కంటే.. బాధ్యతను పెంచిందని ఈసందర్భంగా తకైచి పార్టీ సభ్యులతో పేర్కొన్నారు.

# దగ్గు సిరప్‌ల దారుణం

### కేసన్స్ ఔషధాలపై నిషేధం

### దర్యాప్తునకు ఆదేశించిన రాజస్థాన్ ప్రభుత్వం

**జైపూర్,**

కలుషితమైన దగ్గు సిరప్‌ల వల్ల మధ్యప్రదేశ్‌లో 9 మంది, రాజస్థాన్‌లో ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. దీంతో దేశవ్యాప్తంగా దగ్గుమందులపై ఆందోళన మొదలయ్యింది. అయితే తమ మందుల్లో విషకారకాలు లేవని సదరు ఫర్మా సంస్థ ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాజస్థాన్ ప్రభుత్వం నాణ్యతా ప్రమాణాలు పాటించని మందుల కంపెనీపై చర్యలు తీసుకుంది. జైపూర్‌కి చెందిన కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసిన మందుల పంపిణీని ప్రభుత్వం నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ స్పందించారు. చిన్నారుల మృతుల ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలని, తదనుగుణంగా వారిపై కఠినమైన చర్యల్ని తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఈ సమస్యపై విచారణకు ఆయన నిపుణుల కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ ఘటనపై ఆ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖా మంత్రి గజేంద్ర సింగ్ కూడా విచారణకు ఆదేశించారు. ఈ కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసే 19 మందుల సరఫరాను తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వైద్య–ఆరోగ్య శాఖ నిలిపివేసిందని అధికారులు తెలిపారు. దీంతోపాటు డెక్స్ట్రోమెథోర్ఫాన్ కలిగిన అన్ని ఇతర దగ్గు సిరప్‌ల పంపిణీని కూడా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిలిపివేశారు. అక్రమ పద్ధతిలో ఔషధ ప్రమాణాలను నిర్ణయించే పక్రియను ప్రభావితం చేశారనే ఆరోపణలపై ఆ కంపెనీ డ్రగ్ కంట్రోలర్ రాజారామ్ శర్మను వైద్య ఆరోగ్య శాఖ సస్పెండ్ చేసింది. నాలుగు సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లలకు డెక్స్ట్రోమెథోర్ఫాన్ సిరప్ ఇవ్వకూడదని కేంద్ర ప్రభుత్వం 2021లో అడ్వైజరీ జారీ చేసిందని తాజాగా వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గాయత్రి రాథోడ్ తెలిపారు. ఇదిలా ఉండగా.. కేసన్స్ ఫార్మా కంపెనీ నాణ్యతా ప్రమాణాలను పాటించదని రాజస్థాన్ మెడికల్ సర్వీసెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఆర్ఎంఎస్‌సిఎల్) గతంలోనే నిర్ధారించింది. 2012లో పదివేలకు పైగా కేసన్స్ ఫార్మా ఔషధాల నమూనాలను పరీక్షిస్తే.. వాటిలో 42 మందుల తయా రీలో నాణ్యతా ప్రమాణాలను పాటించలేని ఆర్ఎంసి ఎస్‌సిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ పుఖ్రాజ్ సేన్ తెలిపారు.

# భాగ్‌సవారితో ముగిసిని బ్రహ్మోత్సవ వేడుక

### ఏటా మరుసటి రోజు నిర్వహించడం ఆనవాయితీ

**తిరుమల**

శ్రీ వేంకటేశ్వరస్వామివారికి తిరుమలలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా పూర్తయ్యాయి. ఈ క్రమంలో నిర్వహించే అనేకానేక ఉత్సవాలలో ఒకటైన భాగ్ సవారి ఉత్సవం శుక్రవారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన మరుసటిరోజు 'భాగ్‌సవారి' ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. పురాణ ప్రాశస్త్యం నేపథ్యంలో స్వామివారి భక్తాగ్రేసరుడైన శ్రీఅనంతాళ్వారుల భక్తిని పరీక్షించడానికి శ్రీదేవి సమేతంగా స్వామివారు అనంతాళ్వారు పూదోటకు మానవ రూపంలో విచ్చేస్తారు. తన పూదోటలో పూలు కోస్తున్న అమ్మవారిని అనంతాళ్వారువారు అశ్వత్త వృక్షానికి బంధిస్తాడు. అయితే స్వామివారిని పట్టుకోబోగా అప్రదక్షణ దిశలో పారిపోయి ఆలయంలో ప్రవేశించి మాయమైపోతారు. అనంతరం అనంతాళ్వారులు తన భక్తిని పరీక్షించడానికి విచ్చేసినది సాక్షాత్తు స్వామివారేనని విషయం గ్రహించి పశ్చాత్తాపపడుతాడు. వెంటనే అమ్మవారిని బంధీనుండి విముక్తురాలుని చేసి, పూల బుట్టలో కూర్చోబెట్టి స్వయంగా స్వామివారి చెంతకు చేరవేస్తాడు. తన భక్తునియొక్క భక్తికి మెచ్చి స్వామివారు అతని కోరిక మేరకు బ్రహ్మోత్సవాల మరునాడు తాను అనంతాళ్వారుల తోటలోనికి అప్రదక్షణంగా విచ్చేసి తిరిగి ఆలయంలోనికి ప్రవేశిస్తానని అభయ మిచ్చాడు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఈ 'భాగ్‌సవారి' ఉత్సవం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. స్వామివారు సాయంత్రం 4 గంటలకు వైభవోత్సవ మండపం నుండి బయలుదేరి అప్రదక్షిణంగా అనంతాళ్వారు తోటకు చేరి అక్కడ ప్రత్యేక పూజలందుకొని తిరిగి ఆలయంలోనికి ప్రవేశించడంతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది. అంతకుముందు శ్రీవారి ఆలయానికి నైరుతి దిశగా ఉన్న పురుశైవారి తోటలో అనంతాళ్వారు వంశీకులు భాగ్‌సవారి ఉత్సవం సందర్భంగా నాళాయరా దివ్య ప్రబంధం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఇతర ఆలయ అధికారులు, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.

# బీహార్‌లో ఎన్నికల సంఘం కమిషనర్ల పర్యటన

### పాట్నాలో అఖిలపక్ష నేతలతో చర్చలు

### ఒకేవిడత ఎన్నికలు నిర్వహించాలని కోరిన జెడియూ

**పాట్నా,**

బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఎన్నికల సన్నద్ధతపై రెండ్రోజుల పాటు అధికారులతో సమీక్షించేందుకు ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు వివేక్ జోషి, ఎస్ఎస్ సంధు శనివారం ఉదయం పాట్నా చేరుకున్నారు. తాజ్ హోటల్‌లో నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈసీఐ సీనియర్ అధికారులు, బిహార్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి వినోద్ గుంజ్యాల్ పాల్గొన్నారు. రాష్ట్రంలో గుర్తింపు పొందిన 12 రాజకీయల పార్టీలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణపై వారి అభిప్రాయలను ఈసీఐ అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించాలని తాము కోరినట్టు జేడీ(యూ) ఎంపీ సంజయ్ ఝా తెలిపారు. బిహార్‌లో శాంతిభద్రతల సమస్య కానీ, నక్సల్స్ సమస్య కానీ లేవనీ, మహారాష్ట్రలో ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించిన తరహాలోనే బిహార్‌లోనూ ఎన్నికలు నిర్వహించాలని సమావేశంలో కోరామన్నారు. కాగా, ఎన్నికల పక్రియ సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ సహకారం అందించాలని అఖిలపక్ష సమావేశంలో ఎన్నికల కమిషన్ కోరింది. మతసామరస్యం, పరస్పర గౌరవం చాటుకుంటూ ఎన్నికల పండుగలో పాల్గొనాలని, ప్రతి బూత్‌లోనూ పోలింగ్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించింది. ఓటర్ల జాబితా సవరణకు కమిషన్ తీసుకున్న చర్యలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు గరిష్ట ఓటర్ల సంఖ్య 1,200గా కమిషన్ నిర్ణయించడాన్ని స్వాగతించారు. ఛాత్ పండుగ పూర్తయిన తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, ఇందువల్ల ఎక్కువ మంది తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని కమిషన్‌కు తెలిపారు. సాధ్యమైనంత తక్కువ విడతల్లో ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఈనెల 6 లేదా 7వ తేదీన ఎన్నికల కమిషన్ అధికారికంగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.

# మరిన్ని ప్లాట్లను విక్రయించనున్న హౌజింగ్ బోర్డు

**హైదరాబాద్,**

తెలంగాణ హౌసింగ్ బోర్డు మరిన్ని ప్లాట్ల విక్రయానికి సిద్ధం అయ్యింది. ఈ నెల 6 నుండి 20 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సుమారు 100 ప్లాట్ల వేలాన్ని నిర్వహించనుంది. గత నెలలో ఈ వేలానికి సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేసింది తెలంగాణ ప్రభుత్వం. ఈ భూముల వేలం మేడ్చల్, ఐఖఊః, నాంపల్లి, నిజామాబాద్, గద్వాల, సదాశివపేట, రావిర్యాల వంటి ప్రాంతాల్లో జరుగుతుంది. వేలంలో రెసిడెన్షియల్, కమర్షియల్, ఓపెన్ ప్రతి ప్లాట్‌కు ప్రత్యేకంగా రిజర్వ్ ప్రైస్ నిర్ణయించబడింది. తగిన రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించిన తర్వాత ఓ÷ఆ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ బిడ్డింగ్ ద్వారా వేలం జరగనుంది. హౌసింగ్ బోర్డు అంచనా ప్రకారం, ఈ భూముల వేలం ద్వారా సుమారు 200 నుండి 300 కోట్ల రూపాయల వరకు ఆదాయం రావొచ్చు. ఈ విధంగా రాష్ట్రానికి అదనపు రాబడి వచ్చినట్టే, పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు కూడా వేగవంతం అయ్యే అవకాశం ఉంది. ప్లాట్ల వేలం ద్వారా జనరేటెడ్ రెవెన్యూని వివిధ సివిల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులలో వినియోగించేలా ప్రణాళికలు రూపొందిస్తోంది. కొత్త హౌసింగ్, రోడ్డులు, పార్కులు, కమ్యూనిటీ సెంటర్లు వంటి అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని అధికారులు తెలిపారు.

# అన్నదాన కార్యక్రమం వద్ద ప్రమాదం

### మరుగుతున్న గంజి పడి చిన్నారులకు గాయాలు

### హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు

**విశాఖపట్టణం,**

అన్నదాన కార్యక్రమంలో విషాదం చోటుచేసుకుంది. మరుగుతున్న గంజి మీద పడి 16 మంది చిన్నారులతో సహా మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన విశాఖలోని జాలరిపేట పిల్లా అప్పమ్మయ్య సంఘం వద్ద చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలావున్నాయి. శనివారం దుర్గాదేవి మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమానికి పెద్ద ఎత్తున చిన్నారులు, మహిళలు వచ్చారు. ఈ నేపథ్యంలోనే వంట చేస్తున్న ప్రాంతంలో ప్రమాదం చోటుచేసుకుంది. మరుగుతున్న గంజి 16 మంది చిన్నారులు, మహిళలపై పడింది. ఆ నొప్పి తట్టుకోలేక వారంతా విలవిల్లాడారు. గట్టిగా కేకలు పెట్టారు. అక్కడ ఉన్న వారు వెంటనే గాయపడ్డ వారిని విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్పందించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ వాణితో ఫోన్‌లో మాట్లాడారు. ఇక, గాయపడ్డ వారిలో ఆరుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని ఆస్పత్రిలో అడ్మిట్ చేసుకున్నారు. మిగిలిన వారికి ప్రాథమిక చికిత్స అందించి ఇంటికి పంపించాలని వైద్యులు నిర్ణయించారు. ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర గాయపడ్డ చిన్నారులను విశాఖ కేజీహెచ్‌కు వెళ్లి పరామర్శించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

స్పోర్ట్స్



# ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కు జట్టు ఎంపిక

### తిరిగి జట్టులోకి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ

### కెప్టెన్ గా శుభ్‌మన్ గిల్ కు అవకాశం

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను మరోసారి కలిసి చూసే అవకాశం ఉంది. ఈ ఏడాది ఐపీఎల్ తర్వాత వీరిద్దరూ క్రికెట్ మ్యాచ్‌ల్లో అసలు కనిపించలేదు. రిటైర్మెంట్ కారణంగా వీరిద్దరూ ఇతర టీ20, టెస్టు ఫార్మాట్లలో కనిపించడం లేదు. ఈ క్రమంలో వాళ్ల ఫ్యాన్స్ కు హుషారెత్తించే వార్త వచ్చింది. త క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సెలెక్షన్ కమిటీ స్పష్టం చేసింది. ఆసీస్‌తో జరగనున్న వన్డే సిరీస్, టీ20 మ్యాచ్‌ల కోసం సెలెక్షన్స్ కమిటీ జట్లను ప్రకటించింది. ఈ క్రమంలో బీసీసీఐ కొన్ని కీలక నిర్ణయాలను తీసుకుంది. ఇప్పటి వరకు కెప్టెన్ గా రోహిత్ శర్మను తప్పించి అతని స్థానంలో టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను నాయకత్వ బాధ్యతలు అప్పగించింది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను మైదానంలో చూడటానికి భారత అభిమానులు ఆసక్తిగా ఉన్నారు. ఐపీఎల్ మధ్యలో టెస్టు, టీ20 ఫార్మాట్ల నుండి ఇద్దరూ రిటైర్మెంట్ ప్రకటించారు. కానీ




ఇప్పుడు ఆ నిరీక్షణ ముగిసిన తర్వాత.. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అభిమానులకు మరో దెబ్బ తగిలింది. ఆస్ట్రేలియా పర్యటనకు భారత జట్టును ప్రకటించేటప్పుడు బీసీసీఐ కొన్ని ముఖ్యమైన నిర్ణయాలతో అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే బీసీసీఐ ప్రకటించిన జట్టులో ఎవరెవరికి చోటు కల్పించారో ఇప్పుడు తెలుసుకుందాం.


**ఆస్ట్రేలియా పర్యటనకు భారత జట్టు**

**వన్డే జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్.**

టీ20 జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్.

# రవీంద్ర జడేజా అరుదైన ఘనత

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా అరుదైన ఘనత సాధించాడు. టెస్టుల్లో భారత జట్టు తరుపున అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాళ్ల జాబితాలో నాలుగో స్థానానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో ధోనిని అధిగమించాడు. వెస్టిండీస్‌తో అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో.. నాలుగో సిక్సర్ కొట్టిన తర్వాత రవీంద్ర జడేజా ఈ ఘనత అందుకున్నాడు. ధోని 90 టెస్టుల్లో 144 ఇన్నింగ్స్‌ల్లో 78 సిక్సర్లు కొట్టగా.. జడేజా 86 మ్యాచ్‌ల్లో 129 ఇన్నింగ్స్‌ల్లో 79 సిక్సర్లు బాదాడు. టెస్టుల్లో భారత్ తరుపున అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు రిషబ్ పంత్, సెహ్వాగ్ ల పేరిట ఉంది. పంత్ 47 మ్యాచ్‌ల్లో 82 ఇన్నింగ్స్‌ల్లో 90 సిక్సర్లు కొట్టాడు. సెహ్వాగ్ 103 మ్యాచ్‌ల్లో 90 సిక్సర్లు బాదాడు. ఆ తరువాత రోహిత్ శర్మ మాత్రమే జడేజా కన్నా ముందు ఉన్నాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌ల్లో 162 పరుగులకు ఆలౌటైంది. ఆ తరువాత తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ రెండో రోజు టీ విరామ సమయానికి నాలుగు వికెట్ల నష్టానికి 326 పరుగులు చేసింది. ధ్రువ్ జురెల్ (68 నాటౌట్), రవీంద్ర జడేజా (50) క్రీజులో ఉన్నారు.



# అహ్మదాబాద్ బాద్ షా భారత్

### తొలి టెస్టులో భారత్ ఘన విజయం

### ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో విజయం

### మూడు రోజుల్లోనే వెస్టిండీస్ చిత్తు

అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో భారత్ ఘన విజయం సాధించింది. ఏకంగా 140 పరుగుల తేడాతో గెలుపొందింది. బౌలర్లు సత్తా చాటడంతో రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 146 పరుగులకే ఆలౌటైంది. అలిక్ 38, జస్టిన్ 25 పరుగులు చేశారు. భారత బౌలర్లలో జడేజా 4, సిరాజ్ 3, కుల్‌దీప్ యాదవ్ 2 వికెట్లు పడగొట్టారు. వాషింగ్టన్ సుందర్ ఒక వికెట్ తీశాడు. తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 162 పరుగులకు ఆలౌట్ కాగా భారత్ 448/5 పరుగులకు డిక్లేర్డ్ చేసింది.టీమిండియాకు వ్యతిరేకంగా వెస్టిండీస్ బ్యాటింగ్ రెండు ఇన్నింగ్స్‌లలో పూర్తిగా విఫలమైంది. మొదటి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ జట్టు కేవలం 162 పరుగులకే ఆలౌట్ అయింది. దీనికి సమాధానంగా టీమిండియా 5 వికెట్ల నష్టానికి 448 పరుగులు చేసి, తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. 286 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన వెస్టిండీస్ జట్టు నుండి మంచి ప్రదర్శన ఆశించినప్పటికీ జట్టు మొత్తం పేకమేడలా కూలిపోయింది. మూడవ రోజు రెండో సెషన్‌లోనే వెస్టిండీస్ కేవలం 146 పరుగులకు ఆలౌట్ అయింది. వెస్టిండీస్ తరపున ఎలిక్ అథానాజ్ అత్యధికంగా 38 పరుగులు చేశాడు. జస్టిన్ గ్రేవ్స్ 25 పరుగులు, జైడెన్ సీల్స్ 22 పరుగులు చేశారు. మిగిలిన ఏ బ్యాట్స్‌మెన్ కూడా ఎక్కువసేపు క్రీజులో నిలబడలేకపోయారు. భారత బౌలర్లు ఈ టెస్ట్ మ్యాచ్‌లో వెస్టిండీస్ బ్యాట్స్‌మెన్‌లను స్వేచ్ఛగా ఆడకుండా అడ్డుకున్నారు. రెండు ఇన్నింగ్స్‌లలోనూ అతిథి జట్టు తరపున ఏ బ్యాట్స్‌మెన్ కూడా హాఫ్ సెంచరీ సాధించలేకపోయారు. రవీంద్ర జడేజా అత్యధికంగా 4 వికెట్లు పడగొట్టాడు. మహ్మద్ సిరాజ్ 3 వికెట్లు, కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు చరికొట్టారు. భారత బౌలర్లు సంయుక్తంగా అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, వెస్టిండీస్‌ను తక్కువ స్కోరులకే పరిమితం చేశారు. దీంతో భారత జట్టు సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఈ విజయం టీమిండియా బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల బలాన్ని మరోసారి నిరూపించింది. అలిక్ అథనాజే (74 బంతుల్లో 3 ఫోర్లతో 38), జస్టిన్ గ్రీవ్స్(52 బంతుల్లో 4 ఫోర్లతో 25) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్(3/31) మూడు వికెట్లు తీయగా.. రవీంద్ర జడేజా(4/54) నాలుగు వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్(2/23)కు రెండు వికెట్లు.. వాషింగ్టన్ సుందర్‌కు ఒక వికెట్ దక్కింది. పూర్తిగా ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ కనీస పోటీ ఇవ్వలేకపోయింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 44.1 ఓవర్లలో 162 పరుగులకు ఆలౌటైంది. జస్టిన్ గ్రీవ్స్(48 బంతుల్లో 4 ఫోర్లతో 32), షైహోప్(36 బంతుల్లో 3 ఫోర్లతో 26), రోస్టన్ ఛేజ్(43 బంతుల్లో 4 ఫోర్లతో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్ నాలుగు వికెట్లు తీయగా.. జస్‌ప్రీత్ బుమ్రా మూడు వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్‌కు ఒక వికెట్ దక్కింది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 128 ఓవర్లలో 448/5 పరుగులకు డిక్లెర్ చేసింది. కేఎల్ రాహుల్(197 బంతుల్లో 12 ఫోర్లతో 100), ధ్రువ్ జురెల్(210 బంతుల్లో 15 ఫోర్లు, 3




సిక్స్‌లతో 125, రవీంద్ర జడేజా(176 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 104 నాటౌట్) సెంచరీలతో సత్తా చాటగా.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(100 బంతుల్లో 5 ఫోర్లతో 50) హాఫ్ సెంచరీతో రాణించాడు. వెస్టిండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్(2/90) రెండు వికెట్లు తీయగా.. జైడన్



సీల్స్, వారికన్, పిర్ తలో వికెట్ తీసారు. మరోవైపు దీంతో ఈ మ్యాచ్ అనంతరం డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత్ స్థానం భారత్ తొలుత జూన్?లో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లింది. అక్కడ ఇంగ్లాండ్?తో టీమ్‌ఇండియా 5 టెస్టు మ్యాచ్?ల సిరీస్? ఆడింది. ఈ టూర్?లో సమష్టిగా రాణించిన భారత్, 2-2తో సిరీస్?ను సమం చేసుకుంది. ఇందులో రెండిట్లో భారత్ నెగ్గగా, మరో రెండు మ్యాచ్?లలో ఇంగ్లాండ్ విజయం సాధించింది. ఒక టెస్టు డ్రాగా ముగిసింది. ఇక స్వదేశంలో విండీస్?తో టెస్టు సిరీస్?ను ఘనంగా ఆరంభించింది. తొలి మ్యాచ్?లో నెగ్గి 1-0 తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ మ్యాచ్ విజయంతో భారత్ ప్రస్తుత డబ్ల్యూటీసీలో మూడో విజయం నమోదు చేసింది. దీంతో భారత్ ప్రస్తుతం 55.56 పాయింట్ పర్సెంటేజీతో మూడో స్థానంలో కొనసాగుతోంది. మూడింట మూడు విజయాలు సాధించిన ఆస్ట్రేలియా 100 శాతం పాయింట్ పర్సెంటేజీతో టాప్?లో ఉండగా, శ్రీలంక 66.66 రెండో ప్లేస్?లో ఉంది. ఇవి కాకుండా న్యూజిలాండ్, పాకిస్థాన్, సౌతాఫ్రికా జట్లు 2025- 27 డబ్ల్యూటీసీ సైకిల్?లో ఇంకా ఒక్క టెస్టు మ్యాచ్ కూడా ఆడలేదు.




# బ్యాటింగ్ వైఫల్యమే మా ఓటమికి కారణం

### వెస్టిండీస్ కెప్టెన్ రోస్టన్ ఛేజ్

బ్యాటింగ్ వైఫల్యమే తమ ఘోర పరాజయానికి ప్రధాన కారణమని వెస్టిండీస్ కెప్టెన్ రోస్టన్ ఛేజ్ అన్నాడు. తాము 50 పరుగుల భాగస్వామ్యాలను కూడా నెలకొల్పలేకపోయామని, తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేయకపోవడం తమ ఓటమిని శాసించిందని చెప్పాడు. అహ్మదాబాద్ వేదికగా శనివారం ముగిసిన తొలి టెస్ట్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన రోస్టన్ చేజ్.. తమ జట్టు ప్రదర్శన తీవ్ర నిరాశకు గురి చేసిందన్నాడు.'టాస్ గెలిచి 160 పరుగులకు ఆలౌట్ అయిన తర్వాత కోలుకోవడం చాలా కష్టం. ఇది మేం ఆశించిన ప్రదర్శన కాదు. ముఖ్యంగా భారత్‌లో మేం ఇంకాస్త మెరుగ్గా బ్యాటింగ్ చేయాలి. తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేయడంపై ఫోకస్ పెట్టాలి. ముఖ్యంగా బంతి టర్న్ అవుతున్నప్పుడు, పిచ్ పాడవుతూ.. ఆట నాలుగో, ఐదోరోజు వరకు వెళ్తున్న పరిస్థితుల్లో మేం విఫలమవ్వడం మా విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ విషయంపై ఫోకస్ పెట్టాలి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకునే నిర్ణయం ఏ మాత్రం తప్పుకాదు. వికెట్‌పై కాస్త తేమ ఉన్నప్పటికీ.. ముందు బ్యాటింగ్ చేయాలని అంతా అనుకున్నారు. కానీ ఇది టెస్ట్ వికెట్, తొలి రోజు ఆటలో తేమ ఉండటం సహజం. కానీ బ్యాటర్లు తమ సత్తాను చాటాలి.రెండో కొత్త బంతిని ఎంచుకున్న సమయం కూడా తప్పు కాదు. రెండో కొత్త బంతితోనూ బ్యాటర్లను ఇబ్బంది పెట్టలేకపోయామని భావిస్తున్నా. బ్యాటర్ల టెక్నిక్‌ను ఇంకాస్త ఎక్కువగా పరీక్షించాల్సింది. వారిని ముందుకు నడిపించేలా ప్రయత్నించాలి. బహుషా స్టంప్స్‌కు మరింత దగ్గరగా బౌలింగ్ చేయాలి. మా ప్రధాన సమస్య బ్యాటింగ్‌లోనే ఉంది. మేం కనీసం 50 పరుగుల భాగస్వామ్యాలను కూడా నమోదు చేయలేకపోయాం. క్రికెట్‌లో బ్యాటింగ్ చేసినా.. బౌలింగ్ చేసినా భాగస్వామ్యాలు కీలకం. బ్యాటింగ్‌లో భారీ భాగస్వామ్యాలు నమోదు చేస్తేనే మాకు విజయం దక్కుతుంది.'అని రోస్టన్ ఛేజ్ చెప్పుకొచ్చాడు.

# రోహిత్, విరాట్ వన్డే ప్రపంచ కప్ ఆడతారా?

ఆస్ట్రేలియా పర్యటన కోసం భారత్ వన్డే, టీ20 జట్లను ప్రకటించింది. బ్యాటింగ్ దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు ఎంపిక చేశారు. రోహిత్ శర్మ స్థానంలో శుభ్‌మన్ గిల్ భారత వన్డే జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్న తర్వాత గిల్‌కు సుదీర్ఘ ఫార్మాట్ కెప్టెన్సీని అప్పగించారు. ఇప్పుడు రోహిత్ శర్మ వన్డే జట్టులో ఉన్నప్పటికీ శుభ్‌మన్ గిల్‌కు జట్టు కెప్టెన్సీ బాధ్యతలు కూడా అప్పగించారు. దాంతో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆడటంపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ విషయంపై బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు.ఆస్ట్రేలియాతో జరిగే వన్డే, టీ20 సిరీస్‌లకు ఇండియా జట్టును ప్రకటించిన తర్వాత చీఫ్ సెలెక్టర్, భారత మాజీ క్రికెటర్ అజిత్ అగార్కర్‌ను ఓ ప్రశ్న ఎదురైంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆడతారా అని ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అగార్కర్ ను అడిగారు. ఈ ప్రశ్నకు సమాధానంగా అజిత్ అగార్కర్ మాట్లాడుతూ.. 'రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సైతం ప్రస్తుతం దీని గురించి ఏమీ రివీల్ చేయకూడదు అనుకుంటున్నారు' అని తెలివిగా సమాధానం చెప్పారు. కొన్ని రోజుల కిందట బీసీసీఐ మాత్రం రోహిత్, కోహ్లీ లాంటి ఆటగాళ్లు వన్డే ప్రపంచ కప్‌లో కీలకం అవుతారని చెప్పింది. అంటే వారు ఆడే అవకాశం ఉందని పరోక్షంగా చెప్పింది. కానీ తాజాగా అగార్కర్ మాటలు చూస్తే.. వచ్చే వన్డే ప్రపంచ కప్ నాటికి రోకో ద్వయం ఫిట్ గా ఉండటం ముఖ్యం, ఫాంలోనూ ఉండాలి.




ఆస్ట్రేలియాతో జరగనున్న వన్డే సిరీస్ సైతం వారి కెరీర్ ను డిసైడ్ చేస్తుందని కొన్ని రోజుల కిందట బీసీసీఐ నుంచి సమాచారం వచ్చింది.విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టీ20 ప్రపంచ కప్ 2024లో భారత్‌ను విజేతగా నిలిపిన తర్వాత పొట్ట ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు. అదే సమయంలో ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సైతం టీ20లకు రిటైర్మెంట్ ఇచ్చాడు. ఇటీవల ఇంగ్లండ్ పర్యటనకు ముందు మే 7న రోహిత్ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఐదు రోజుల తర్వాత మే 12న విరాట్ కోహ్లీ కూడా టెస్ట్ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. దాంతో వారు ఆడే ఫార్మాట్ వన్డేలు మాత్రమే. ఆ కారణంతోనే ఇటీవల జరిగిన ఆసియా కప్ టోర్నీలో వీరిద్దరూ ఆడలేకపోయారు.వచ్చే వన్డే వరల్డ్ కప్ విజేతగా భారత్ నిలవడానికి.. జట్టులో యువరక్తాన్ని చేర్చుతున్నారు. అదే సమయంలో రోహిత్, కోహ్లీ లాంటి దిగ్గజాలు జట్టులో ఉంటేనే ప్రయోజనం అని గట్టిగా వినిపిస్తోంది. బీసీసీఐ ఏం చేస్తుంది, వన్డే సిరీస్ లలో వీరు చేసే ప్రదర్శన, ఫిట్ నెస్ పైనే వారి భవిష్యత్ ఆధారపడి ఉంటుందని తెలిసిందే.

# చంద్రబాబు కోరుకునే రాష్ట్ర ప్రయోజనాల్లో స్టీల్‌ప్లాంట్ స్థానం ఎక్కడ ?

### ఉక్కు ఫ్యాక్టరీ వైపు కన్నెత్తి చూడలేదెందుకు !

### నామమాత్రంగానే రాష్ట్ర ప్రభుత్వ స్పందన

### విశాఖ కార్మికులు, ప్రజల్లో నడుస్తోన్న చర్చ

రాష్ట్ర విస్తృత ప్రయోజనాలు, ప్రజల భవిష్యత్తు కోసమే బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకుందని ప్రకటించిన చంద్రబాబుకు మూడేళ్లుగా స్టీల్‌ప్లాంట్ గుర్తుకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు తర్వాత వెంటనే వినపడేది వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రక్షణ అన్నది ఆ పార్టీ నాయకులు సైతం చటుక్కున చెబుతారు. కేంద్రంలోని మోడీ సర్కారు మూడేళ్ల క్రితం విశాఖ స్టీల్‌ప్లాంట్ వంద శాతం వ్యూహాత్మక అమ్మకం చేస్తున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యతిరేకించలేదు. ఇటీవల కేంద్రంలోని బిజెపితో పొత్తు పెట్టుకున్నప్పుడు సైతం టిడిపి, జనసేన అధినేతలు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపుతామని చెప్పకపోవడం ఏ ప్రయోజనాల కోసం వీరు బిజెపితో కలిశారు? అన్న ప్రశ్న రాష్ట్రంలోని కార్మికులే కాదు అన్ని తరగతుల నుంచీ వినిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం, అధికార వైసిపి నామ్‌కేవాస్తేగా ఒక తీర్మానం చేసిందే తప్ప, ప్రయివే టీకరణకు వ్యతిరేకంగా కేంద్రాన్ని నిలేసింది లేదు. వారి తీరు అలా ఉంటే, వీరి తీరు ఇలా ఉంది.

## కనీసం ఆ సభలోనైనా ప్రకటన వస్తుందని

చిలకలూరిపేటలో ఇటీవల జరిగిన బిజెపి, టిడిపి, జనసేన (కూటమి) సభకు దేశ ప్రధానమంత్రి మోడీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన ద్వారా చంద్రబాబు, పవన్ కల్యాణ్ 'స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ జరగదు' అన్న ప్రకటన చేయిస్తారన్న ఆశతో కార్మికులు చూశారు. కానీ, సభ అంతా పూర్తయినా స్టీల్‌ప్లాంట్ ఊసే లేకపోవడం ప్రజలను తీవ్ర మనస్తాపానికి గురిచేసింది. మోడీ ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు కుట్రలు కొనసాగిస్తుండడంతో పాటు సొంత గనులు ఇవ్వకుండా ప్లాంట్‌ను ఎండగట్టేసింది. బ్లాస్ట్ ఫర్నేస్-3లోకి జిందాల్‌ను




తీసుకొచ్చేసింది. పలు విభాగాలను ముక్కలు ముక్కలు చేసి ప్రయివేట్ వారికి ఇచ్చేయాలన్న కుట్రలు బిజెపి చేస్తూనే ఉంది.

## ఎందుకు పర్యటించడం లేదు ?

వైజాగ్ స్టీల్‌ను రక్షించుకోవడానికి 1144 రోజులు పోరాటం కొనసాగుతున్నా ఏనాడూ ప్లాంట్ పర్యటనకు చంద్రబాబు రాలేదు. కార్మికులను కలవడంగానీ, వారి పోరాటానికి మద్దతు ప్రకటించడంగానీ చేయలేదు. ఇది స్టీల్‌ప్లాంట్ కార్మికుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. కేంద్రం స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరించాలని నిర్ణయిస్తే ఆ పార్టీతో మీరెలా పొత్తుపెట్టుకున్నారంటూ ఉక్కులో టిఎన్‌టియుసి నేతలను మిగతా కార్మికులు ప్రశ్నిస్తుండడంతో వారి నోట సమాధానం రావడం లేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్ వద్ద లేదా రాష్ట్రంలో ఎక్కడ సభ నిర్వహించినా వైసిపి కబంధ హస్తాల్లో రాష్ట్రం చిక్కుకుందంటూ చంద్రబాబు, పవన్ కల్యాణ్ అన్నారే తప్ప, స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ సరైంది కాదని ప్రకటించలేదు. టిడిపి నాయకుడు పల్లా శ్రీనివాసరావు (గాజువాక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి) దీక్ష చేసినప్పుడు సైతం ఆయనను పరామర్శించడానికి రాలేదంటే బిజెపి నిర్ణయాన్ని వ్యతిరేకించే ఉద్దేశం చంద్రబాబుకు లేదని స్పష్టమవుతోంది.

## నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ ప్రతిపక్షాల ఆందోళనతో నిలవలేదా ?

కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై ప్రజలు, కార్మికులు చేస్తోన్న పోరాటాలు ఆయా రాష్ట్రాల్లోని అధికార పక్షం లేదా ప్రతిపక్షం కలిసి వస్తే విజయం అవుతాయి. దీనికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ పోరాటం తాజా ఉదాహరణ. ఈ ఫ్యాక్టరీని బిజెపి ప్రయివేటీకరణకు పెట్టిన సందర్భంగా అక్కడి ప్రతిపక్షాలు పోరాడి నిలుపుదల చేశాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో మన రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాలు రెండూ బిజెపి నిర్ణయాన్ని గట్టిగా వ్యతిరేకించడం లేదు. 2024 ఎన్నికల్లో అధికారం కోసం ఆశిస్తోన్న టిడిపి, ఈ రాష్ట్ర జనహితం, భవిష్యత్తు కోసం దేనికైనా సిద్ధం అని చెప్పుకుంటున్న జనసేన కూడా బిజెపికి వంతపాడుతూ వస్తున్నాయి. బిజెపితో పొత్తు జనహితమేనని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెబుతున్నప్పుడు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ జనహితం కాదా? అనేది చెప్పాలి.

# పరిశ్రమలు పెట్టే వారికి అన్నిరకాల మద్దతు

### హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ అంగీకారం

### రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ నిర్ణయం







## సిఎం రేవంత్‌తో పరిశ్రమ ప్రతినిధుల భేటీ

హైదరాబాద్,

తెలంగాణలో పరిశ్రమలు పెట్టేవారికి ప్రభుత్వం అన్ని




రకాలుగా మద్దతిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అమెరికాకు చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ ఎలి లిల్లీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. ఈ భేటీకి ఆ సంస్థ అధ్యక్షుడు ప్యాట్రిన్ జాన్సన్, లిల్లీ ఇండియా అధ్యక్షుడు విన్సెలో టుకర్, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ తదితరులు హాజరయ్యారు. హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ ముందుకొచ్చింది. రూ.9 వేల కోట్లతో ఎ÷-లాంటు, క్వాలిటీ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థను సీఎం అభినందించారు. ఫార్మా పాలసీని ప్రభుత్వం మరింత ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని.. అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తామని వెల్లడించారు. ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని.. ఫార్మాకు సంబంధించిన ప్రముఖులు ఆ యూనివర్శిటీ బోర్డు మెంబర్స్‌గా ఉన్నారని సీఎం వివరించారు. తెలంగాణ మరోసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ప్రపంచంలో పేరొందిన ఫార్మా దిగ్గజ కంపెనీ ఎలిలిల్లీ కంపెనీ దేశంలోనే మొదటి సారిగా తమ మాన్యుఫాక్షరింగ్ యూనిట్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఈ యూనిట్ ఏర్పాటుకు ఒక బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. దీంతో ఎలిలిల్లీ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా తమ ఔషధాల సరఫరా సామర్థ్యాన్ని విస్తరించనుంది. సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎలిలిల్లీ కంపెనీ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. సీఎంతో పాటు ఐటీ అండ్ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎలిలిల్లీ సంస్థ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, లిల్లీ ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టుకర్, ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. చర్చల అనంతరం ఎలిలిల్లీ కంపెనీ తమ విస్తరణ ప్రణాళికలు, తెలంగాణలో భారీ పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో అధునాతన తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే మాన్యుఫాక్షరింగ్, క్వాలిటీ హబ్ తమకు అత్యంత కీలకమైందని కంపెనీ ప్రకటించింది. ఇక్కడి నుంచే దేశంలో ఉన్న ఎలిలిల్లీ కాంట్రాక్ మాన్యుఫాక్షరింగ్ నెట్వర్క్ సాంకేతిక పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, అధునాతన సాంకేతిక సామర్థ్యాలను అందించనుంది. కొత్త హబ్ ఏర్పాటుతో మన రాష్ట్రంతో పాటు దేశంలో ఫార్మా రంగంలో పని చేస్తున్న వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వీలైనంత తొందరలోనే కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలు చేపట్టనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అమెరికాకు చెందిన ఎలిలిల్లీ కంపెనీకి 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో విశేషమైన వైద్య సేవలను అందిస్తుంది. మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా దేశంలో తొలిసారిగా ఏర్పాటు చేస్తున్న ఈ అధునాతన యూనిట్ తెలంగాణను అత్యాధునిక ఆరోగ్య పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టనుంది. ప్రధానంగా డయాబెటిస్, ఓబెసిటీ, ఆల్జీమర్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తుంది. ఇండియాలో ఇప్పటికే గురుగ్రామ్, బెంగుళూరులో ఎలిలిల్లీ కంపెనీ కార్యకలాపాలు ఉన్నాయి. హైదరాబాద్ లో ఈ ఏడాది ఆగస్ట్ నెలలోనే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్‌ను ప్రారంభించింది. విస్తరణలో భాగంగా ఎల్ లిల్లీ కంపెనీ బారీ పెట్టుబడులకు ముందుకు రావటం ఆనందంగా ఉందని, తెలంగాణకు ఇదొక గర్వ కారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులను అభినందించారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్ధతు ఇస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే దేశంలోనే ఫార్మ హబ్గా పేరొందిందని, ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. 1965లో ఇందిరా గాంధీ హైదరాబాద్‌కు ఐడీపీఎల్ తీసుకు వచ్చినప్పటి నుంచి ఫార్మా రంగం విస్తరించిందని అన్నారు. పేరొందిన దిగ్గజ ఫార్మా కంపెనీలుండటంతో 40 వాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. కోవిడ్ వ్యాక్సిన్లను ఇక్కడే తయారు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని చెప్పారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక






# పవన్‌తో మరోమారు దిల్‌రాజ్ సినిమా

టాలీవుడ్ లో మరో క్రేజీ కాంబినేషన్ కు రంగం సిద్ధమవుతోంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ దిల్ రాజు మరోసారి చేతులు కలపబోతున్నారు. వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన 'వకీల్ సాబ్' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు అదే ఫార్ములాను రిపీట్ చేస్తూ, మరో ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మించడానికి దిల్ రాజు సన్నాహాలు చేస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, నిర్మాత దిల్ రాజు ఇటీవలే పవన్ కళ్యాణ్ డేట్స్ ను ఖరారు చేసుకున్నారు. 'వకీల్ సాబ్' మాదిరిగానే, బలమైన సోషల్ మెసేజ్ తో పాటు, పవన్ కళ్యాణ్ మాస్ ఇమేజ్ కు, ఆయన అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉండేలా ఈ సినిమాను రూపొందించాలని ఆయన భావిస్తున్నారు. కమర్షియల్ అంశాలు పుష్కలంగా ఉంటూనే, కథలో ఒక సందేశం ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్ కోసం దిల్ రాజు ప్రస్తుతం సరైన కథ, దర్శకుడి కోసం అన్వేషణలో ఉన్నారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' రిలీజ్ కి రెడీ అవుతోంది. దిల్ రాజు సినిమా త్వరలోనే సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది. ఈ వార్త తెలియగానే పవర్ స్టార్ అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. 'వకీల్ సాబ్' వంటి మరొక పవర్-ప్యాక్డ్ పెర్ఫార్మెన్స్ ను తమ అభిమాన నటుడి నుంచి ఆశిస్తున్నారు.







# ఓటిటిలోకి మిరాయ్

తేజ సజ్జా, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో కార్తిక్ ఘట్టమనేని తెరకెక్కించిన ఫాంటసీ అడ్వెంచర్ 'మిరాయ్' బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమా తాజాగా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జియో హాట్‌స్టార్ వేదికగా అక్టోబర్ 10 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ సంస్థ ఓ పోస్టర్ పంచుకుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఇది అందుబాటులోకి రానున్నట్లు జియో హాట్‌స్టార్ తెలిపింది. కథేంటంటే: సామ్రాట్ అశోక్ కళింగ యుద్ధం గెలిచాక.. జరిగిన విధ్వంసాన్ని తలచుకుని పశ్చాత్తాప్పడతాడు. ఆ వినాశనానికి తనలోని దైవశక్తే ఓ కారణమని భావించి.. ఆ శక్తిని తొమ్మిది గ్రంథాల్లో నిక్షిప్తం చేసి.. వాటి రక్షణ బాధ్యతను తొమ్మిది మంది యోధుల చేతుల్లో పెడతాడు. కొన్ని శతాబ్దాల తర్వాత ఆ గ్రంథాలపై దుష్టశక్తి మహావీర్ లామా (మంచు మనోజ్) కన్ను పడుతుంది. అతను కోరుకున్నట్లుగా అమరత్వాన్ని సాధించి.. ప్రపంచాన్ని శాసించే శక్తిగా ఎదగాలంటే తొమ్మిదో గ్రంథం అవసరమవుతుంది. కానీ, అమరత్వానికి సంబంధించిన ఆ గ్రంథాన్ని సొంతం చేసుకోవడం అంత తేలిక కాదు. ఎందుకంటే దానికి రక్షణగా ఉండేది అంబిక (శ్రియ). మహావీర్ రూపంలో ప్రపంచానికి ఎదురుకానున్న ముప్పును ముందే జ్ఞాన దృష్టితో చూసిన అంబిక.. అతన్ని ఎదుర్కొనేందుకు తనకు పుట్టిన బిడ్డ వేద (తేజ సజ్జా)ను పసికందుగా ఉన్నప్పుడే దూరం చేసుకుంటుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనాథగా వివిధ ప్రాంతాల్లో పెరిగిన వేద తన బాధ్యతను.. తల్లి ఆశయాన్ని ఎలా తెలుసుకుంటాడు?

# స్టార్ కిడ్స్ ఇంబ్బందులు చెబితే నమ్మరు: జాన్వీ

నెపోటిజం, సినీ నేపథ్యం పదాలు ఇండస్ట్రీలో ఎప్పుడూ వినిపిస్తూనే ఉంటాయి. బయటి వ్యక్తులు పరిశ్రమలో గుర్తింపు తెచ్చుకోవడానికి ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కోవాలని స్టార్స్ సైతం అంగీకరిస్తుంటారు. తాజాగా ఈ అంశంపై జాన్వీకపూర్ ఓ చర్చలో మాట్లాడారు. బయట వ్యక్తుల కష్టాలు వినడానికి అందరూ ఆసక్తి చూపుతారని కానీ, ఇండస్ట్రీకి చెందినవారు ఇబ్బందులు పడుతున్నామంటే ఎవరూ వినరని తెలిపారు. 'ఇన్‌సైడర్ అవుట్‌సైడర్' చర్చలో పాల్గొన్న జాన్వీకపూర్ నటీనటులను బయట వ్యక్తులు, సినీ పరిశ్రమకు చెందినవారు అని విభజించడం తనకు ఇష్టం లేదన్నారు. బయట నుంచి పరిశ్రమకు వచ్చినవారితో ఇండస్ట్రీ వారి కష్టాలను పోల్చడం అన్యాయమని అన్నారు. స్టార్ కిడ్స్ ఇబ్బందులు చెప్పినా విడ్డూరంగా ఉంటాయి. వాటిని వినడానికి కూడా ఎవరూ ఆసక్తి చూపరు. అయినా ఇండస్ట్రీలో ఉన్న స్టార్ కిడ్స్ ఎవరూ కష్టాలు పడ్డామని చెప్పరు. ఎందుకంటే బయటి వారితో పోల్చితే వారికి లభించిన సౌకర్యాలకు వారెప్పుడూ కృతజ్ఞతతోనే ఉంటారు.





# పుకార్లకు ఫుల్‌స్టాప్

కొంతకాలంగా ప్రేమలో ఉన్న విజయ్ దేవరకొండ, రష్మిక త్వరలో వివాహ బంధంలోకి అడుగు పెట్టనున్నారు. ఇరు కుటుంబాలు, కొద్దిమంది సన్నిహితుల సమక్షంలో హైదరాబాద్‌లో వీరి నిశ్చితార్థం శుక్రవారం జరిగినట్లు సమాచారం. ఇరువురి కుటుంబాలు పెళ్లి ఏర్పాట్లలో నిమగమవుతుండగా, ఫిబ్రవరిలో ఈ జంట పెళ్లి పీటలెక్కబోతుందని విశ్వసనీయ సమాచారం. ప్రముఖ సినీ, రాజకీయ, వ్యాపార రంగానికి చెందినవారంతా ఆ వివాహ వేడుకలో పాల్గనే అవకాశం ఉంది. విజయ్ దేవరకొండ, రష్మిక ఇప్పటికే కలిసి నటించిన గీతగోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాల ద్వారా రొమాంటిక్ కెమిస్ట్రీతో



మిలియన్ల అభిమానులను ఆకట్టుకున్నారు. అప్పట్నుంచి వీరి జంటపై అభిమానుల్లో ఒక ప్రత్యేకమైన అటాచ్‌మెంట్ ఏర్పడింది. ఇప్పుడు వీరి వివాహం అధికారికమవుతుందన్న వార్తతో సోషల్ మీడియాలో అభిమానులు ఆనందంతో మునిగిపోయారు.



# జూబ్లీహిల్స్‌లో ఓటర్ ఐడి కార్డులు పంపిణీ

## ఇసికి ఫిర్యాదు చేసిన ఎంపి రఘునందన్

హైదరాబాద్,

ఎన్నికల కమిషన్‌కు ఎంపీ రఘునందన్ రావు ఫిర్యాదు చేశారు. ఓటర్ కార్డులను కాంగ్రెస్ నేతలు పంపిణీ చేయడంపై ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రఘునందన్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతలు ఓటర్ ఐడీ కార్డులు పంచిపెట్టే దుకాణం పెట్టుకున్నారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ చేతుల్లోకి రావాల్సిన ఓటర్ కార్డులు.. కాంగ్రెస్ నేతల చేతుల్లోకి ఎలా వెళ్లాయని ఆయన సూటిగా ప్రశ్నించారు. బహిరంగంగా ఓటర్ కార్డులను పంచుతుంటే ఎన్నికల కమిషన్, ఉఊఓఅ కమిషనర్లు ఎందుకు మాట్లాడటం లేదని ఎంపీ రఘునందన్ నిలదీశారు. జూబ్లీహిల్స్‌లో ఓటర్ కార్డులను పంచుతున్న నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా పోటీకి ఎలా అర్హుడు అవుతాడని రఘునందన్ మండిపడ్డారు. 'నవీన్ యాదవ్‌కు ఓటర్ ఐడీ కార్డులు ఎవరిచ్చారు, ఉఊఓఅ కమిషనర్ ఇచ్చారా..? ఎన్నికల కమిషన్ ఇచ్చిందా..?' అని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ÷ూఎఖీ(÷ఔ౹ఇతిజీ ఎనిబి౹నిబతిల౹ ఖీ౹లతిబతినీని) చేస్తామంటే గగ్గోలు పెడుతున్న మేధావులు ఇలాంటి వాటి మీదా స్పందించాలని తెలిపారు. ÷ూఎఖీ చేస్తామంటే ఓట్ల చోరీ అంటున్నారని, ఇది ఐడీ కార్డుల చోరీనా..? అని ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలో ఓటర్ ఐడీ కార్డులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్‌లో ఓటర్ ఐడీ కార్డుల పంపిణీపై వెంటనే ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు.

# ఎనికేపాడులో అగ్నిప్రమాదం

## ఎలక్ట్రానిక్ పరికరాలు అగ్నికి ఆహుతి

## సుమారు రూ.5 కోట్లకు పైగా ఆస్తినష్టం

విజయవాడ,

విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులో సోమవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఎనికేపాడులోని ఓ ప్రముఖ కంపెనీకి సంబంధించిన ఎలక్ట్రానిక్ పరికరాలు నిల్వచేసే గోదాంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మంటలు ఎగిసిపడితుండటంతో విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు అగ్నికి ఆహుతి అయినట్లు తెలుస్తోంది. భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టూ పక్కల ప్రాంతాలను పొగ కమ్మేసింది. పొగ ధాటికి స్థానికులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. స్థానికులను ప్రమాదం జరిగిన ప్రాంతం నుంచి దూరంగా పంపించివేస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. వెంటనే నిర్వాహకులు అగ్నిమాపక అధికారులకు, పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం అందటంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు ఫైర్ సిబ్బంది. ఈ అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని నిర్వాహకులు భావిస్తున్నారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు రూ.5 కోట్లకు పైగా ఆస్తినష్టం జరిగి ఉంటుందని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.

# ములకలపల్లి కల్తీమద్యం కేసు

## ఇబ్రహీం పట్నంలో భారీగా కల్తీ మద్దం పట్టివేత

చిత్తూరు ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతోన్న ములకల చెరువు కల్తీ మద్యం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ఇబ్రహీంపట్నంలో భారీగా కల్తీ మద్యం పట్టుబడింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు, టీడీపీ నేత అద్దేపల్లి జనార్ధన్ రావుకు సంబంధించిన గోడౌన్‌లో పెద్ద మొత్తంలో కల్తీ మద్యం గుర్తించారు ఎక్సైజ్ శాఖ అధికారులు. ములకల చెరువు కల్తీ మద్యం కేసులో నిందితులైన జనార్ధన్ రావు సోదరుడు జగన్ మోహన్ రావు, జనార్ధన్ రావు అనుచరుడు కట్టా రాజు ఇచ్చిన సమాచారంతో 2025, అక్టోబర్ 6న జనార్ధన్ రావు గోడౌన్‌లో భారీ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు ఎక్సైజ్ శాఖ అధికారులు. తనిఖీల్లో భాగంగా జనార్ధన్ రావు గోడౌన్‌లో భారీగా నకిలీ మద్యం గుర్తించారు అధికారులు. అలాగే నకిలీ మద్యం బాటిల్స్‌కు లేబుల్స్, సీలింగ్ చేసే మిషన్లు సీజ్ చేశారు అధికారులు. మొత్తం 35 లీటర్ల కెపాసిటీ కలిగిన 95 క్యాన్లు సీజ్ చేసిన అధికారులు.. హోలోగ్రామ్ స్టిక్కర్లు, వందల కొద్దీ ఖాళీ బాటిల్స్ సీజ్ చేశారు. కేరళ మార్ట్, ఓఎస్డీ బ్రాండ్లకు చెందిన స్టిక్కర్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు గోడౌన్‌లో స్పిరిట్, కారిమిల్?ను మిక్స్ చేసి నకిలీ మద్యం తయారు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న టీడీపీ నేతలపై సీఎం చంద్రబాబు ఇప్పటికే వేటు వేసిన విషయం తెలిసిందే.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు 6కోట్లు ఖర్చు

## అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

## జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ వెల్లడి

హైదరాబాద్,

కంద్ర ఎన్నికల సంఘం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల చేయడంతో హైదరాబాద్ జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా పరిధిలోని పొలిటికల్ అడ్వర్టయిజ్‌మెంట్లు తొలగిస్తున్నా మని చెప్పారు. నవంబర్ 11న జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం మొత్తం 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. దివంగత నేత మాగంటి గోపినాథ్ మృతితో ఖాళీ అయిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి నవంబర్ 11న ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు ఈసీ వెల్లడించింది. జూబ్లీహిల్స్ బైపోల్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ సీపీ సజ్జనార్ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ.. ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణకు రూ.6 కోట్ల ఖర్చు అవుతుందని తెలిపారు. జూబ్లీహిల్స్?లో మొత్తం 4 లక్షల ఓటర్లు ఉన్నారని.. కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన ఐడీ కార్డులతో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. 2025, నవంబర్ 14న యూసఫ్ గూడలోని కోట్ల విజయ్ భాస్కర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు పక్రియ చేపడతామని తెలిపారు. ఎన్నికకు సంబంధించి తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరిపడా ఈవీఎంలు అందుబాటులో ఉన్నాయని.. ఫస్ట్ లెవెల్ ఈవీఎం చెకింగ్ కూడా పూర్తయిందని వెల్లడించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల కోడ్ తప్పకుండా పాటించాలని.. మీడియా కూడా ఎలాంటి ఫేక్ న్యూస్ టెలికాస్ట్ చేయవద్దని రిక్వెస్ట్ చేస్తున్నామన్నారు. అభ్యర్థులు తప్పకుండా తమపై ఉన్న కేసుల వివరాలను న్యూస్ పేపర్లు, న్యూస్ చానెల్స్‌లో పబ్లిష్ చేయాలని సూచించారు.

# రాయదుర్గంలో ఎకరా 177కోట్లు

వేలంలో అత్యధిక ధరకు అమ్మకం

హైదరాబాద్ టీజీఐఐసీ నిర్వహించిన వేలంలో రాయదుర్గంలోని భూమికి రికార్డు ధర లభించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఎకరం ధర రూ.177 కోట్లు పలికింది. ఈ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని టీజీఐఐసీ వేలం వేసింది. దీంట్లో పాల్గొన్న ఎంఎస్ఎన్ రియాలిటీ సంస్థ అత్యధిక ధరతో 7.6 ఎకరాల భూమిని సొంతం చేసుకుంది. ఎకరాకు రూ.177 కోట్ల చొప్పున మొత్తం రూ.1357 కోట్లకు చేజిక్కించుకుంది. మరోవైపు తెలంగాణ హౌజింగ్ బోర్డు ప్లాట్ల విక్రయాల్లో కూడా రికార్డు ధర నమోదైంది. కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్‌లో చదరపు గజం రూ.1.14 లక్షలు పలికింది.

# మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ జస్టిస్ గోపాలగౌడ

## వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం

## ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ తీర్పులు చారిత్రాత్మకం

## చింతామణిలో గౌడ పుస్తకావిష్కరణలో పవన్ కల్యాణ్





బెంగళూరు,

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. డబ్బు కోసం కాకుండా సగటు ప్రజలకు న్యాయం చేసేందుకు గోపాలగౌడ వచ్చారని ఉద్ఘాటించారు. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని ప్రశంసించారు. ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ ఇచ్చిన తీర్పులు చారిత్రాత్మకమని ఉద్ఘాటించారు. సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని చింతామణిలో పవన్ కల్యాణ్ పర్యటించారు. గోపాల గౌడ 75వ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. గోపాలగౌడ రాసిన పుస్తకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. పవన్‌ని చూడటానికి అభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ప్రసిద్ధ కవి కుప్పలి వెంకటప్పను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భగా పవన్ మాట్లాడుతూ...పదవిలో ఉన్నప్పుడు ఎలా ఉండాలి, పదవి తర్వాత ఎవరి కోసం జీవించాలో గోపాలగౌడ ప్రత్యక్ష నిదర్శనమని కొనియాడారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడే వారి పక్షాన గోపాలగౌడ నిలిచారని ప్రశంసించారు. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలు చేసినా ఎదురు నిలిచారని చెప్పు కొచ్చారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో గౌపాలగౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. 'రాజ్యాంగాన్ని కాపాడే విషయంలో గోపాలగౌడ యువ న్యాయవాదాలకు దిశానిర్దేశర చేశారు. రైతులు, పర్యావరణం అనే అంశాలు నన్ను గోపాలగౌడకు దగ్గర చేసింది. మన బిడ్డల భవిష్యత్తు కోసం రాజకీయాలు చేయాలని నమ్మారు. నేను గతంలో ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారు. కులం, సామాజిక కట్టుబాట్లను దాటి దేశ ప్రయోజనాల కోసం ముందుకెళ్లాలని గోపాలగౌడ చెప్పారు. పెన్నా పరివాహక ప్రాంతం విస్తారంగా చెరువులు ఉన్నా... ఇప్పుడు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. కోలార్, చిక్ బల్లాపూర్ ప్రాంతాల్లో ఇప్పుడు నీటిసమస్య ఉంది. ఈ సమస్యని పరిష్కరించడానికి ఏపీ నుంచి సహకారం అందిస్తాం. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని.. ఎన్నో కీలక కేసుల్లో ఆయన ఇచ్చిన తీర్పులు చరిత్రాత్మకమని గుర్తుచేశారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడేవారి పక్షాన నిలిచారని.. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడినా అడ్డుకున్నారని తెలిపారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో జస్టిస్ గోపాల గౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని.. 2019లో తాను ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారని గుర్తు చేసుకున్నారు. కర్ణాటకలోని మూడు జిల్లాల్లో నీటి సమస్య ఉందని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడి పవన్ కల్యాణ్ ఈ సమస్య పరిష్కరించాలని కోరారు .న్యాయరంగంలో గోపాలగౌడ గొప్ప వ్యక్తి.. ఆయన పుట్టినరోజు వేడుకలకు రావటం సంతోషాన్ని ఇచ్చింది. కర్ణాటకలో చాలా తెలుగు కుటుంబాలు నివశిస్తున్నాయి. సంస్కృతి -సంప్రదాయాల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య సంబంధం ఉంది. ఏనుగుల గుంపులని కట్టడి చేసేందుకు కుంకీ ఏనుగులని కర్ణాటక ఇచ్చింది. ఏపీలో పంటపొలాలు





నాశనం కాకుండా కర్ణాటక ప్రభుత్వం సహకరించింది. శ్రీశైలం దేవస్థానానికి వచ్చే కర్ణాటక భక్తులకు సౌకర్యాల విషయంలో సానుకూలంగా ఉన్నాం' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.తన జన్మదిన వేడుకలకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రావటం చాలా సంతోషంగా ఉందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ వ్యాఖ్యానించారు. రైతులు, యువత, మహిళల అభ్యున్నతి గురించి పవన్ కల్యాణ్ నిరంతరం ఆలోచిస్తారని ప్రశంసించారు. సినిమాల్లోనే కాకుండా నిజజీవితంలో కూడా పవన్ కథానాయకుడేనని కొనియాడారు. కర్ణాటకలోని మూడు జిల్లాల్లో నీటి సమస్య ఉందని తెలిపారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి పవన్ కల్యాణ్ నీటి సమస్యని పరిష్కరించాలని కోరుతున్నానని గోపాలగౌడ పేర్కొన్నారు.



# పులిచెర్ల భారతీయ స్టేట్ బ్యాంకులోజనరేటర్ లేనందున బ్యాంకు సేవలు బంద్...

నాగార్జునసాగర్ ప్రతినిధి




పులిచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో భారతి స్టేట్ బ్యాంక్ నందు సోమవారం నాడు దాదాపు 3 గంటల పాటు బ్యాంకు సేవలు నిలిచిపోయినందున ఖాతాదారులు ఇబ్బంది పడుతున్నారు. పులిచర్ల పరిధిలో ఉన్న ఒకే ఒక్క భారతీయ స్టేట్ బ్యాంకులో గత ఆరు నెలల నుండి జనరేటర్ సౌకర్యం లేనందున గత రెండు రోజుల నుండి బ్యాంకు సేవలు నిలిచిపోవడంతో పాటు , ఖాతాదారులను ఇబ్బందులకు గురిచేస్తుంది. వీలైనంత త్వరలో జనరేటర్ సదుపాయం ఉండే విధంగా చూసుకోవాలని స్థానిక ప్రజలు , ఖాతాదారులు బ్యాంకు అధికారులను కోరుతున్నారు.

# ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

### అదనపు జిల్లా ఎన్నికల అధికారి శోభరాణి



వలిగొండ అక్టోబర్ 06 అక్షరకలం:

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని యాదాద్రి భువనగిరి జిల్లా (జెడ్పీసీఈఓ) అదనపు జిల్లా ఎన్నికల అధికారి శోభారాణి అన్నారు. సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా ఎన్నికల సిబ్బంది పూర్తి బాధ్యత వహించాలన్నారు. అదేవిధంగా అన్ని రాజకీయ పార్టీలు,యువజన సంఘాలు సహకరించాలని కోరారు. ఎన్నికల కోడ్ ను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఎన్నికల కోడ్ అధిగమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి జలంధర్ రెడ్డి, జడ్పీటీసీ రిటర్నింగ్ అధికారి మాధవి,ఎంఈఓ భాస్కర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రమ్య పాల్గొన్నారు.

# హ్యాట్సాఫ్ సారూ.. వృత్తి ధర్మానికి మీరే నిలువుటద్దం!

**- స్కూటీ ప్రమాదంలో గాయపడిన ఉపాధ్యాయురాలికి ఆపన్నహస్తం**

**- తన కారులో ఎక్కించుకుని తీసుకెళ్లిన డీసీహెచ్ఎస్ రాజశేఖర్ గౌడ్**

**- దగ్గరుండి చికిత్స చేయించడంతో ఆ టీచర్ సేఫ్**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ప్రమాదం జరిగి రోడ్డుపై రక్త మోడుతూ విలవిలలాడుతుంటే సెల్ఫీలతో, ఫోటోలతో కాలక్షేపం చేస్తున్న రోజులివి. అలాంటిది స్కూటీ ప్రమాదంలో తలకు బలమైన గాయం తగిలి రక్తం కారుతూ ప్రమాదస్థితికి చేరుకుంటున్న ఓ ప్రభుత్వ ఉపాధ్యాయురాలికి ఆయన ఆపన్నహస్తం అందించారు. వెంటనే స్పందించి ఆమెను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడారు. ఆ టీచర్ కు ఆపపన్నహస్తం అందించిన ఆయన మరెవరో కాదు.. ఖమ్మం ప్రభుత్వాసుపత్రి డి సి హెచ్ ఎస్ రాజశేఖర్ గౌడ్.. వివరాల్లోకి వెళితే పెద్దగోపతి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న మాధవి సోమవారం సాయంత్రం తన విధులను ముగించుకొని ఖమ్మం బయలుదేరారు. మార్గం మధ్యలో వి వెంకటాయపాలెం గ్రామ స్టేజీ వద్ద ఆమె ప్రయాణిస్తున్న స్కూటీకి కుక్క అడ్డు రావడంతో స్కూటీ రోడ్డుపై పడిపోయింది. దీంతో ఆమె తలకు బలమైన గాయం తగిలి రక్తమోడింది. రోడ్డు పక్కనే ఉన్న మీ సేవ నిర్వాహకురాలు నాగవాణి ఆమెకు సిపిఆర్ చేసి కొంతమేర తేరుకునేలా చేశారు. ఈ లోగా వైరా వైపు నుంచి కారులో వస్తున్న డిసిహెచ్ఎస్ రాజశేఖర్ గౌడ్ రోడ్డు ప్రమాదాన్ని గమనించి తన కారును పక్కకు నిలిపారు. వెంటనే ఆ మహిళ పరిస్థితిని గమనించి తన కారులోనే ఎక్కించుకొని హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. దగ్గరుండి ప్రథమ చికిత్స పూర్తి చేసి కావాల్సిన వైద్యాన్ని తక్షణమే అందేలా జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో ఆ మహిళ ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. ప్రమాద సమయంలో డిసిహెచ్ఎస్ రాజశేఖర్ గౌడ్ స్పందించిన తీరు నిజంగా స్థానికులను అబ్బురపరిచింది. ఆయన అందరికీ సుపరిచితుడు కాకపోయినా ఆయన సేవకు చూపరులు హాట్సాఫ్ చెప్పారు. హాస్పిటల్ కి వస్తేనే కాదు.. ఎక్కడైనా తోటి వారికి వైద్యం నిర్వహించి ప్రాణాలు కాపాడొచ్చని నిరూపించి వృత్తి ధర్మానికే నిలువుటద్దంలా నిలిచారు.







# రామచంద్ర మహేందర్ రెడ్డి గారి అధ్యక్షతన ఎంపీటీసీ జడ్పిటిసి సన్నాక సమావేశం

అక్షర కలం/ ప్రతినిధి :

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అక్కన్నపేట మండల ఎన్నికల ఇన్చార్జ్ కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎంపిటిసి జడ్పిటిసి ఎలక్షన్లలో అత్యధిక స్థానాలు గెలుచుకొని అక్కన్నపేట మండల గులాబీ జెండా ఎగిరేయాలని ఆశాభావం వ్యక్తపరుస్తూ అందరూ ప్రతి ఒక్క కార్యకర్త సమిష్టిగా పనిచేసి ప్రతి ఒక కార్యకర్త కంకణ బద్ధులై నేనే అభ్యర్థిని విధంగా కలిసి పని చేయాలని వారు సూచించినారు అలాగే సెంట్రల్ మినిస్టర్ అయినా సి బండి సంజయ్ కుమార్ గారు మనకు అన్నివేళలా ప్రతి గ్రామపంచాయతీకి మనం ఎంపీటీసీ సర్పంచి వార్డ్ మెంబర్ లాగా లేకపోయినా ప్రతి గ్రామంలో ప్రతి విలేజ్లో నిధులు అందిస్తూ ఎంతో తోడ్పడు అందిస్తూ గ్రామాలను ముందుకు తీసుకుపోయే విధంగా సంజయ్ గారు చాలా కృషి చేస్తున్నారు అదేవిధంగా సెంట్రల్ గవర్నమెంట్ నుంచి వచ్చిన ప్రతి పండింగ్ గ్రామ పంచాయతీలో సెంట్రల్ గవర్నమెంట్ నుండి రిలీజ్ అవుతున్నాయి అని వారు చెప్పుతో కేంద్రం నుండి వస్తున్న తప్ప స్టేట్ గవర్నమెంట్ నుంచి ఇంతవరకు గ్రామపంచాయతీలకు వచ్చింది లేదని వారు కాంగ్రెస్ టీఆర్ఎస్ రెండు అనే విధంగా గ్రామపంచాయతీలను పట్టించుకున్న పాపాన లేదు ఈరోజు ప్రతి గ్రామపంచాయతీలో పారిశుధ్యం పడకేస్తూ సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్న ఇంతవరకు గ్రామపంచాయతీలు సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని వారు వ్యతిరేకిస్తూ రానున్న రోజులలో బిజెపి కమలం పువ్వు పార్టీకి గుర్తుపై ఓటు వేసి బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే గ్రామపంచాయతీలు అభివృద్ధి పథంలో ముందుకు వెలుతాయని వారు ముక్త కంఠంగా చెబుదాం చేస్తూ ప్రతి ఒక్క బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే మనకు ఢిల్లీలో బిజెపి గల్లీలో బిజెపి అనే నిదానం ప్రతి గ్రామంలో బిజెపి గెలవాలని వారు ఆశ భాగం వ్యక్తం పర్చు తెలియజేస్తున్నారు ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల ఎలక్షన్ కన్వీనర్ గా కిషన్ ముర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వీరాచారి. అసెంబ్లీ కోకోనర్ జనగామ వేణుగోపాలరావు మండల ప్రధాన కార్యదర్శిలు చెరుకు సంపత్ మడక రవికుమార్. బిజెపి సీనియర్ నాయకులు మోహన్ నాయక్ తీగల శ్రీనివాస్ గౌడ్. గులోతూ తిరుపతి నాయక్.మాజీ సర్పంచ్ మాలోత్ రాజకుమార్ బానోత్ రవీందర్. జంగపల్లి శ్రీనివాస్. మేడబోయిన సరూప. గాద రాజిరెడ్డి బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.







# సిబ్బంది సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలి



### - జిల్లా అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్....

మెదక్, అక్టోబర్ 06 (అక్షరకలం):-

ఎన్నికలు ప్రారంభం నుండి ముగింపు వరకు సమర్థవంతంగా నిర్వహణపై సిబ్బంది సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహణపై ఆర్వోలు, ఏఆర్వోలు, ఎంపీడీవోలు ఆల్ నోడల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ నుండి లెక్కింపు వరకు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు నామినేషన్ల దాఖలు, అర్హతలు, పరిశీలన, గుర్తులు కేటాయింపు, నామినేషన్ల ఉపసంహరణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, కేంద్రాలు స్ట్రాంగ్ రూములు ఏర్పాటు తదుపరి ఎన్నికల నిర్వహణలో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు తదితర అన్ని అంశాలపై ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది నిర్వహించాల్సిన కార్యక్రమాలపై దిషా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికల నిబంధనల మేరకు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో నిబంధనలు మరియు అన్ని అంశాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఏదైనా డౌట్స్ వస్తే చాలా సమస్యలు వస్తాయని, ముందు నుండే సమగ్రమైన స్పష్టమైన అవగాహన కలిగి ఉండటం వల్ల ఎన్నికలను సమర్థవంతంగా ఎలాంటి పొరపాటుకు తావు లేకుండా నిర్వహించొచ్చని వివరించారు. ఎన్నికలు ట్రాన్స్పరెన్సీ, సక్సెస్ ఫుల్ గా జరగాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలోఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, డిపిఓ యాదయ్య, డిఈఓ రాధకిషన్, ఆర్డిఓ లు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జయచంద్రారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# బీసీలకు 42% శాతం రిజర్వేషన్ ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదు...

చీకట్లో గొంగడి కప్పుకొని చాటు గా రిజర్వేషన్ ఇవ్వొచ్చా లేదా అని చూస్తుంది...

మాకు హక్కుగా రావాల్సిన రిజర్వేషన్ రావాల్సిందే...

దీన్ని కచ్చితంగా అడ్డుకోవాలని హై కోర్టులో,సుప్రీంకోర్టులో కేసు వేశారు

పిటిషన్ వెనక్కు తీసుకోవాలని బీసీ సమాజం తరుపున వారికి రిక్వెస్ట్ చేసాము...



అక్షర కలం

అయినా కూడా మేము పిటిషన్ వాపస్ తీసుకోకుండా ఇలాగే మొండికేస్తాం అంటే మాత్రం తెలంగాణ రాష్ట్రంలో సరికొత్త ఉద్యమం పుడుతుంది,తిరుగుబాటుగా మారుతుంది...తరువాత జరిగే పరిణామాలన్నిటికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది రెడ్డి ముఖ్యమంత్రి ఇస్తడు, రెడ్డి మనిషి పిటిషన్ వేస్తడు,రెడ్డి ప్లీడర్ కేసు వాదిస్తడు...మా బీసీలను పిచ్చోళ్లను చేస్తూ హైకోర్టు,సుప్రీం కోర్టు చుట్టూ చూసేలా చేసి మమ్మల్ని మోసగించేలా చేస్తున్నారు...బీసీలకు 42% శాతం రిజర్వేషన్ రాకుండా పోతే దానికి పూర్తి బాధ్యత వహిస్తూ బేషరతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాల్సిందేఢిల్లీ వేదికగా రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న మీడియాతో మాట్లాడారు....మల్లన్న గారితో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ మరియు టీఆర్పి నాయకులు శ్రీశైలం గారు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు




అక్షర కలం

హుస్నాబాద్ పట్టణ గాంధీ చౌరస్తాలో కనకదుర్గమ్మ మండపం వద్ద ఎటువంటి అనుమతి లేకుండా బంపర్ డ్రా లక్కీ డ్రా అంటూ చిట్టి నిర్వహించిన వారి పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు%ఎ%బిఎస్పి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తెలిపారు.చిట్టిల పేరిట లక్షల రూపాయలు వసూలు చేసి బహుమతుల పేరిట ప్రజల సొమ్ము దోపిడీ చేశారని ఆరోపించారు. చిట్టీల పేరుతో నష్టపోయిన వారికి డబ్బులు ఇప్పించాలని డిమాండ్ చేశారు.

# కల్వర్టు ఇలా ? ప్రయాణం ఎలా ?

## అసంపూర్తిగా కల్వర్టు నిర్మాణం

## ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న పలు గ్రామాలు ప్రజలు



చిట్యాల: అక్షర కలం, ప్రతినిధి

నల్గొండ జిల్లా చిట్యాల మండలం లో ఉన్న చిట్యాల నేరడ, ఎలికట్టే, బ్రాహ్మణ వెల్లంల గ్రామాలను కలుపుతూ ఉన్న రోడ్డు అద్వానంగా తయారయింది. నిత్యం ఈ రోడ్డు నుండి చిట్యాల నుండి, నేరడ, ఎలికట్టే, బ్రాహ్మణవెల్లంల గ్రామాలకు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ మార్గాన్ని రోడ్డు విస్తరణలో భాగంగా అస్తవ్యస్తంగా అయ్యాయి. చిట్యాల రైల్వే ట్రాక్ దాటగానే కల్వర్టు నిర్మాణం పనులు సగంలో అసంపూర్తిగా ఉండడంవల్ల ప్రమాదకరంగా మారి గతంలో చాలామంది వాహనదారులకు గాయాలపాలు అయిన సంఘటనలు చాలా ఉన్నాయి . నేరడ, ఎలికట్టే, బ్రాహ్మణ వెల్లంల గ్రామ ప్రజలు ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్న ఎటువంటి స్పందన లేదని అన్నారు. వెంటనే కల్వర్టు నిర్మాణ పనులు, రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి తమ ప్రాణాలను కాపాడవలసిందిగా ఆయా గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

# తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

సిద్దిపేటజిల్లా

హుస్నాబాద్ మున్సిపల్ 2వ వార్డులో సోమవారం తెలంగాణ సాంస్కృతిక సారధి టీం బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. టీం లీడర్ మొగిలి పాక స్నేహ బడి బాట, పరిశుభ్రత, దోమల నివారణ, ఓటు హక్కు, డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై వార్డ్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాతపల్లి సౌమ్య, ఠాకూర్ మనోహర్ సింఘ్, కందుకూరి శంకర్ బాబు పాల్గొన్నారు.



# అమ్మానాన్నలకు నామ ఘన నివాళులు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:





బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మాతృమూర్తి నామ వరలక్ష్మి ఐదవ వర్ధంతి సందర్భంగా, ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామంలోని నామ ముత్తయ్య - వరలక్ష్మి స్మృతివనంను సోమవారం నాడు నామ తన సోదరులు నామ సీతయ్య, నామ కృష్ణయ్య, సోదరి కమ్మ ధనమ్మ, కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మానాన్న విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంతకుముందు నెహ్రూనగర్ లో స్వగృహం వరలక్ష్మి నిలయంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి సాగర్ జలాల్లో పిండప్రదానం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో స్మృతివనం లో తన తల్లిదండ్రుల చిత్రపటాలను వీక్షించారు. తనకు ఎల్లప్పుడూ తల్లిదండ్రుల స్ఫూర్తి మార్గదర్శకమని నామ పేర్కొన్నారు. తన తల్లిదండ్రులు జీవితంలో ఎన్నో కష్టాలు అనుభవించి, విలువలతో జీవించారని గుర్తుచేశారు. అమ్మ త్యాగం, దాతృత్వం కుటుంబానికి ఆదర్శమని చెప్పారు. నామ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అనేక సంక్షేమ, సేవ కార్యక్రమాలు చేస్తున్న సంగతి మనందరికి తెలిసిందే. ఈ కార్యక్రమంలో నామతో పాటు నామ తరుణ్, కనకమేడల సత్యనారాయణ, గోడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాదరావు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వరరావు, వనం నగేష్, రేగళ్ల కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొని నామ ముత్తయ్య-వరలక్ష్మి విగ్రహాలకు పూలు జల్లి శ్రద్ధాంజలి ఘటించారు.

# సోషల్ వెల్ఫేర్ గురుకులాల ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి





అక్షర కలం/ ప్రతినిధి :

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల ఔట్సోర్సింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగుల ఆరు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో 14 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ మరియు కాలేజెస్ ఉన్నాయని వాటిలో వాచ్మెన్,అటెండర్, ఎలక్ట్రిషన్, డేటా ఎంట్రీ ఆపరేటర్, ఐసిటి కేటగిరీలలో స్కూలు కు ఐదు మంది చొప్పున 70 మంది విధులు నిర్వహిస్తున్నారని వీరికి గత ఆరు నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వీటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఇచ్చేదే కొద్దిపాటి వేతనం అది కూడా ఆరు నెలలుగా రాకపోవడంతో అప్పులు చేసి బతకాల్సిన పరిస్థితి వచ్చిందని దసరా పండుగ కూడా మళ్లీ అప్పులు చేయాల్సిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఔట్సోర్సింగ్ ఏజెన్సీ కాంట్రాక్టర్ ప్రభుత్వ మాకు డబ్బులు ఇవ్వలేదని అందుకనే మేము జీతాలు ఇవ్వడం లేదని చెప్తున్నారని అన్నారు.ఎన్నికల ముందు అనేక వరాలు ఇచ్చిన ప్రభుత్వం కనీసం ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు కూడా సకాలంలో ఇవ్వకపోవడం విడ్డూరమని అన్నారు. ఇప్పటికైనా పెండింగ్ వేతనాలు ఇవ్వకపోతే నిరవధిక సమ్మె తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పెరుమాళ్ళ సత్యనారాయణ,సాంఘిక సంక్షేమ పాల్గొన్నారు.

# సైదాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల శిక్షణా కార్యక్రమం



అక్షర కలం/ ప్రతినిధి :

స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు సైదాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రెసైడింగ్, అసిస్టెంట్ ప్రెసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 80 మంది అధికారులకు ఎన్నికల విధానాలు, పోలింగ్ కేంద్రాల నిర్వహణ, ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ శ్రీనివాస్, ఏపీవో బషిరొద్దిన్, ఎన్నికల శిక్షణాధికారి మాధవరావు పాల్గొన్నారు.

# గడ్డిమందు తాగి యువకుడి మృతి

వలిగొండ అక్టోబర్ 06 అక్షరకలం:

గండి మందు తాగి యువకుడి మృతి చెందిన ఘటన ఆత్మకూరు మండలంలోని లింగరాజుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మోత్కూరు మండలం ముశిపట్ల గ్రామానికి చెందిన గూడూరు దివ్య నరేందర్ రెడ్డి.ఆమె సోదరుడు భూరెడ్డి అనిల్ రెడ్డి (23) సంవత్సరాలు.వీరి తల్లి దండ్రులు చిన్న తనంలో చనిపోవడతో వారి మేనమామ (లింగరాజుపల్లిలో) మెట్టు వెంకట్ రెడ్డి సంరక్షణలో పెరిగారు.అనిల్ రెడ్డి మానసికంగా గత సంవత్సరం నుండి కుంగిపోయి లింగరాజు పల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఎరువుల దుకాణంలో పనిచేస్తున్నాడు.శనివారం



తెల్లవారుజామున తాను పని చేస్తున్న షాపు నుండి గడ్డి మందు సేవించి అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు.గమనించిన స్థానికులు అంబులెన్స్ లో సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మధ్యానం మృతిచెందినట్లు తెలిపారు.మృతిని సోదరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యుగేందర్ గౌడ్ తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ



అక్షర కలం/ ప్రతినిధి :

చిగురు మామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ గారు పిఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా గారితో కలిసి తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్,అవుట్ పేషెంట్ రిజిస్టరు లను ఇతర రికార్డులను వెరిఫై చేశారు.ఎన్ సి డి క్లినిక్ లో అసంక్రమిత వ్యాధుల రికార్డులను పరిశీలించి అందులో అధిక రక్తపోటు మరియు షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాల నమోదును పరిశీలించి వారికి మందులు ఇస్తున్న తీరును పరిశీలించారు.అవుట్ పేషెంట్ల తో మాట్లాడుతూ వారు అధిక రక్తపోటు మరియు షుగర్ వ్యాధికి సంబంధించి ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న మందులను వాడుతున్నారా అని అడిగి తెలుసుకుని అందరూ వాడుకోవాలని మందుల ఖర్చులు తగ్గించుకోవాలన్నారు. మరియు వార్డులో చికిత్స పొందుతున్న ఇన్ పేషంట్లతో మాట్లాడుతూ వారికి అందుతున్న సేవలు గురించి తెలుసుకున్నారు. ఫార్మసీ స్టోర్స్ లో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల నిల్వలను పరిశీలించారు. ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో రీస్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. ప్రసూతి గది పరిశుభ్రతలను పరిశీలించి అందులో ఉండాల్సిన అత్యవసర మందుల పరిశీలించారు.మొదటి కాన్పులను సిజేరియన్ చేయించుకోవడం వల్ల కలిగే సమస్యలను వివరించి సాధారణ డెలివరీల కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగేటట్లుగా గర్భవతులను మరియు వారి కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలన్నారు. పీహెచ్సీ డెలివరీ లను ఇంప్రూవ్ చేయాలన్నారు. తర్వాత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ గారు హెల్త్ వెల్నెస్ సెంటర్ ముల్కనూర్, అల్గునూర్ మరియు పట్టణ ఆరోగ్య కేంద్రం కట్టరాంపూర్ సందర్శించి ఫార్మసీ స్టోర్ లో మందుల నిలువ వివరాలను పరిశీలించి, పలు రికార్డులను వెరిఫై చేసి సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా, చిగురు మామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమేష్ మరియు ముల్కనూర్ ఎం ఎల్ హెచ్ పి మంజుల, సంబంధిత వైద్య సిబ్బంది ఉన్నారు.



# గిన్నిస్ ఆఫ్ రికార్డులో చోటు

**అక్షర కలం, ఆమనగలు :**




రంగారెడ్డి జిల్లా ఆమనగల్లులోని సోను కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా ఘన విజయాన్ని సాధించింది. ఈ అకాడమీలో శిక్షణ పొందిన విద్యార్థులు తమ ప్రతిభ, క్రమశిక్షణ, మరియు కష్టపాటుతో ప్రపంచ రికార్డు సృష్టించి భారతదేశానికి గౌరవం తీసుకువచ్చారు. ఈ గిన్నిస్ ప్రోగ్రామ్ వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోమాస్టర్ బాల మురుగన్ సమన్వయంతో చెన్నైలోని ఎస్.ఐ.వి.ఇ.టి. కాలేజీ లో జరిగింది. ఈ వేడుకకు గిన్నిస్ అధికార ప్రతినిధి శ్రీ రిషి నాథ్ ముఖ్య అతిథిగా హాజరై, సోను కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు మరియు డైరెక్టర్ మాస్టర్ ఎస్ సోను గారికి గిన్నిస్ మెడల్ మరియు సర్టిఫికేట్ అందజేశారు. కార్యక్రమంలో ఎ.కె.ఎస్. వినోద్ సర్వాగి (జిల్లా గవర్నర్ 2025%-%2026) మరియు ఎన్.ఎస్. సరవణన్ (ఇమిడియేట్ పాస్ట్ జిల్లా గవర్నర్) ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని,కమటం శ్రీ యాన్ష్, యశ్వంత్,మొహమ్మద్ యాస్మిన్, నిత్విక్ గౌడ్ లను అభినందించారు.

## నార్త్ అమెరికా ఖండంలోని బార్బడోస్ దేశ రాజధాని బ్రిడ్జిటౌన్ లో జరిగే 68 వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ కాన్ఫరెన్స్ లో పాల్గొనడానికి ఈరోజు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 06 (అక్షర కలం ):**

, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, డిప్యూటీ చైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్ గారు , మరియు లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, అధికారులు.అక్టోబర్ 11వ తేదీ వరకు జరిగే %జూూ% కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అనంతరం స్టడీ టూర్లో భాగంగా యునైటెడ్ కింగ్ డమ్, ఫ్రాన్స్, ఇటలి దేశాలలో పర్యటించనున్న తెలంగాణ శాసనమండలి బృందం.

# ప్రకాశం బజార్ చిత్ర ఎలక్ట్రానిక్స్ వెనుకాల అక్రమ కమర్షియల్ కట్టడంపై సీరియస్ యాక్షన్ తీసుకున్న మున్సిపల్ కమిషనర్...





**నల్లగొండ, అక్టోబర్ 06 (అక్షర కలం ) ప్రతినిధి:**

కన్ సెక్షన్ వద్ద టౌన్ ప్లానింగ్ అధికారులతో విసిటింగ్ చేసిన మున్సిపల్ శాఖ అధికారి...డ్రైన్ ఎంక్రోచ్మెంట్ కన్నెక్షన్ ఆధారంగా కన్నెక్షన్ యజమానులకు నోటీసులు జారీచేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు...పర్మిషన్లు లేకుండా అక్రమ కట్టడాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదంటూ హెచ్చరిక...నల్లగొండ మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్...స్థానికుల అవస్థలు అధికారుల దృష్టికి చేరవేసిన తెలిపిన బాధితులు...


# కార్మికురాలిని పరామర్శించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**నల్లగొండ, అక్టోబర్ 06 (అక్షర కలం):**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి నల్లగొండ ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న హాస్పిటల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు పి ఎల్లమ్మ ను నేడు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పరామర్శించి ఆరోగ్య సమాచారం అడిగి తెలుసుకోవడం జరిగింది. బుధవారం డ్యూటీ కోసం తన ఇంటి కాడ నుంచి



హాస్పిటల్ కి వస్తుండగా ప్రమాదం జరిగిందని ఆ ప్రమాదంలో గాయాలైనవి అని అన్నారు. హాస్పిటల్ సూపరిండెంట్ గారితో మాట్లాడి ఆమె యోగక్షేమాలు తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారితో పాటు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ,హాస్పిటల్ సూపరెండెంట్ అరుణకుమారి డిప్యూటీ సూపర్డెంట్ నగేష్, బరిగల వెంకటేష్ పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**అక్షర కలం /ఖమ్మం ప్రతినిధి:**

ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్





డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులు జిల్లా అధికారులు తమ వద్ద పెండింగ్ లేకుండా చూడాలని, దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఖమ్మం నగరం వినోబా నవోదయ కాలనీవాసులు హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం భూదాన యజ్ఞ బోర్డు ఇచ్చిన స్థలంలో నివాసాలు ఏర్పరచుకున్న పేద ప్రజలకు విద్యుత్, మంచినీటి వసతి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డి విభాగంకు రాస్తూ ప్రతిపాదనలను సమర్పించాలని కలెక్టర్ అన్నారు.మధిర మండలానికి చెందిన ఊటుకూరు రూతమ్మ, తమకు ప్రభుత్వం ఇచ్చిన ఎకరం భూమికి పట్టా పాస్ పుస్తకం జారీ చేసి రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ మధిరకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వైరా మండలం బ్రాహ్మణపల్లికి చెందిన ఎం. రాధ తమకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటిని బేస్మెంట్ వరకు నిర్మించుకున్నామని గ్రామంలో ఉన్న మిగతా లబ్ధిదారులకు డబ్బులు వచ్చాయని, 2 నెలలు గడిచిన తనకు బిల్లు డబ్బులు రాలేదని ఇందిరమ్మ మొదటి బిల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వేంసూరు మండలం మర్లపాడు గ్రామానికి చెందిన భీమిరెడ్డి పుల్లారెడ్డి ఎన్టీఆర్ కాలువ మధ్యలో సంచార జాతులకు చెందిన వారు సొంత స్థలాల్లో డేరాలు వేసుకొని నివాసం ఉంటున్నారని, వారికి అవసరమైన డ్రైనేజీ, విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పంచాయతీ రాజ్ ఏఈకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సత్తుపల్లి మండలానికి చెందిన నాగమణి తనకు ఒంటరి పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# రాణి దుర్గావతి జీవితం స్త్రీలు అందరికీ ఆదర్శనీయం



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : మొగల్ సామ్రాజని ఎదిరించి అక్బర్ ను రెండుసార్లు ఓడించిన వీరా వనిత రాణి దుర్గావతి . తన ప్రాణాలను సైతం ఈ దేశం కోసం అర్పించిన దీశాలి . ఆమె జీవితం స్త్రీలు అందరికీ ఆదర్శనీయం . ఆమె యొక్క 501వ జయంతి సందర్భంగా కాయం రామకృష్ణ మెమోరియల్ టెస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు . చరిత్ర అంటే రాజులు , రాజ్యాలే గుర్తుకొస్తాయి . భర్త చనిపోతే రాజ్యాన్ని సరైన మార్గంలో పెట్టి ఎన్నో యుద్ధ పోరాటాలు చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా గొప్ప యోధురాలు రాణి దుర్గావతి . ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ దొడ్డ అరుణ , లీగల్ అడ్వైజర్ దొడ్డ భవాని , వజ్జ సునీత , కల్తీ భవాని , ఈసం విజయ , పొడుగు జయమ్మ తదితరులు పాల్గొన్నారు .

# మీరు ఇచ్చే రక్తం పిల్లల ప్రాణాలు కాపాడుతుంది

**శ్రీ జయవిలాసిని డెవలపర్స్ కన్ స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా" కుంచెపు రాంబాబు**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : శ్రీ జయవిలాసిని డెవలపర్స్ % డ% కన్ స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా" కుంచెపు రాంబాబు 43వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బైపాస్ రోడ్డ శ్రీ జయవిలాసిని డెవలర్స్ ఆఫీస్ లో తలసేమియా పిల్లల కోసం రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా వారు తలసేమియా ఒక వంశపారంపర్య రక్త రుగ్మత , దీనికి కారణం హీమోగ్లోబిన్ ఉత్పత్తిని ప్రభావితం చేసే జన్యు లోపాలు (తప్పు జన్యువులు) . తల్లిదండ్రులకు ఉండే ఈ జన్యువుల ద్వారా పిల్లలకు సంక్రమించి , శరీరం తగినంత హిమోగ్లోబిన్ను ఉత్పత్తి చేయలేకపోవడం . ఎర్ర రక్త కణాలు దెబ్బతింటాయి , ఫలితంగా రక్తహీనత వస్తుంది .



తలసేమియా మేజర్ ఉన్నవారికి – క్రమం తప్పకుండా రక్త మార్పిడి అవసరం ఎందుకంటే వారి శరీరం చాలా తక్కువ మొత్తంలో హిమోగ్లోబిన్ను ఉత్పత్తి చేస్తుంది . క్రమం తప్పకుండా రక్తమార్పిడి చేయించుకునే వ్యక్తులు ఐరన్ ఓవర్లోడ్ అని పిలువబడే సమస్యకు గురయ్యే ప్రమాదం ఉందని కావున మీరు ఇచ్చే రక్తం పిల్లల ప్రాణాలు కాపాడుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో ఖాజా భాయ్ , భాగం శీను , దోబ్బల సురేష్ , టీవీ రాజు , జహీర్ భాయ్ , చేన్ను కొండయ్య , ఆకుమయ్య , ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు .



# నిర్విరామ సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు... జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ

**ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారిణి**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన సిబ్బందికి జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారిణి, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెప్టెంబర్ నెలలో పదవీ విరమణ పొందిన సిబ్బంది కోసం సోమవారం ప్రజావాణి అనంతరం ఏర్పాటు చేసిన రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.బీసి అభివృద్ధి శాఖ పరిధిలో సహాయ బీసి అభివృద్ధి అధికారిగా పని చేసిన ఎం. ఈదయ్య, వెటర్నరీ శాఖలో ఆఫీస్ సబార్డినేట్



జి. సావిత్రి పదవీ విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ మాట్లాడుతూ పదవీ విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని, మనకు గుర్తింపు ఉద్యోగం నుంచి లభిస్తుందని అన్నారు. 30 సంవత్సరాలకు పైగా ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయమని, ప్రజలకు వివిధ రంగాలలో దశాబ్దాల కాలంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన సహాయ బిసి అభివృద్ధి అధికారి ఎం. ఈదయ్య మాట్లాడుతూ బీసీ అభివృద్ధి శాఖలో హాస్టల్ సంక్షేమ



అధికారిగా విధులలో చేరి నేడు సహాయ బిసి అభివృద్ధి అధికారిగా 5 సంవత్సరాల నుంచి పని చేస్తూ నేడు పదవి విరమణ పొందడం సంతోషంగా ఉందని అన్నారు. హాస్టల్స్ నిర్వహణ, తనిఖీ, వివిధ సంక్షేమ పథకాల అమలులో బీసీ అభివృద్ధి అధికారి సూచనలు మేరకు పనిచేయడం జరిగిందని అన్నారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన అధికారులకు, తోటి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వెటర్నరీ శాఖలో ఆఫీస్ సబార్డినేట్ గా పదవీ విరమణ పొందిన జి. సావిత్రి మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా తాను వెటర్నరీ శాఖలో పని చేస్తున్నానని, తనకు సహకరించిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం డిఆర్ఓ పదవీ విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, వెటర్నరీ అధికారులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## యుపిలో జరగబోవు సినియర్ నేషనల్ టేన్నికాయిట్ టోర్నమెంట్ కి ఎంపికైన తెలంగాణ జట్టు:



**హైదరాబాద్: అక్టోబర్ 6,( అక్షర కలం స్పోర్ట్స్ న్యూస్):**

అక్టోబర్ 8వ తేది నుండి 12వ తేది వరకు ఉత్తర్ ప్రదేశ్ లోని నోడియా లో జరిగే సినీయర్ నేషనల్ టేన్నికాయిట్ టోర్నమెంట్ కి తెలంగాణ రాష్ట్ర జట్టును ఎల్బీ స్టేడియం లో ఎంపిక చేసినట్లు తెలంగాణ టేన్నికాయిట్ అసోషియేషన్ అధ్యక్షులు రాకేష్ తీవారీ, ఉపాధ్యక్షులు నాసా సద్గురు లు మీడియా కు తెలిపారు. ఈ సీనియర్ నేషనల్ టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారుల ఎంపిక కోసం ఆదివారం ఎల్బీ స్టేడియం లో ఉదయం నుండి సాయంత్రం 7గంటల వరకు 11వ ఇంటర్ డిస్టిక్ టేన్నికాయిట్ టోర్నమెంట్ నిర్వహించినట్లు నాసా సద్గురు తెలిపారు. ఈ ఎంపిక కోసం తెలంగాణ రాష్ట్రం నుండి దాదాపు 15జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిసింది. అయితే ఆదివారం జరిగిన 11వ ఇంటర్ డిస్టిక్ టోర్నమెంట్ లో ప్రతిభ కనబరిచిన మహిళలు/ పురుషులను సినియర్ నేషనల్ తెలంగాణ టీమ్ లను ఎంపిక చేశారు. ఈ ఎంపిక కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పి.ఎన్ వేంకటేశ్ కోశాధికారి రాజ్ కుమార్,ఆర్గనైజింగ్ సెక్రటరీ నాసా శివదు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**.మెడికల్ షాపు అసోసియేషన్ అధ్యక్షుడు పాపిశెట్టి రాము**



**అక్షర కలం, ఆమనగల్లు:**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి .మెడికల్ షాపు అసోసియేషన్ అధ్యక్షుడు పాపిశెట్టి రాము అన్నారు. ఆ మనగల్లు పట్టణంలోని అయ్యప్ప దేవాలయ సమీపంలో వస్పుల శివ కుమార్ స్మారకార్థం గత 5 రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నీ ముగిసింది. ముగింపు కార్యక్రమానికి పాపిశెట్టి రాము ముఖ్య అతిథిగా హాజరై గెలుపొందిన జట్టుకు షీల్డ్ తో పాటు రూ. 20 వేల నగదు బహుమతి , రన్నర్ కు షీల్డ్ తో పాటు నగదు బహుమతి అందచేశారు.విన్నర్ గా శివం టీం జూనియర్ రన్నర్ గా ఎంకే ఛాలెంజర్స్ గెలుపొందినట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వస్పుల శివకుమార్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ స్పాన్సర్స్ ప్రభుశంకర్ , వస్పుల శివకుమార్,చైల్డ్ హుడ్ ఫ్రెండ్స్ మొదటి బహుమతి దాతలు, షీల్డ్ దాత శ్రీకాంత్ వైఫై, మరియు టీమ్ల స్రాజు కొౖట్ర, చెన్నకేశవులు, మహేందర్, మహేష్, అప్సర్, రమేష్ టీ వరల్డ్, వస్పుల సురేష్, శివ సూర్య, ఆ మనగల్లు క్రికెట్ అసోసియేషన్ ప్లేయర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థ రసాయనాలు తిని 9 గొర్రెలు మృతి:


**మరో 50 గొర్రెలకు తీవ్ర అస్వస్థత:**

**బహిరంగంగా పారవేసిన రసాయనాలు**

**చుట్టుపక్కల ఉన్న కంపెనీ యాజమాన్యాల నిర్లక్ష్యమే దీనికి కారణమని గ్రామస్తులు ఆరోపణ:**

**చిట్యాల : అక్షర కలం, ప్రతినిధి**

రసాయన కంపెనీలు విడుదల చేసే వ్యర్థాలను తిని 9 గొర్రెలు మృతి చెందిన సంఘటన ఆదివారం చిట్యాల మండలంలోని పీతంపల్లి గ్రామంలో జరిగింది. తెలిసిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మెట్టు లింగయ్య అనే గొర్రెల కాపరి తన గొర్రెలను తోలుకొని మేతకు వెళ్ళగా గ్రామ పరిధిలోని రసాయన కంపెనీలు వదిలేసే విషపూరిత వ్యర్థాల వల్ల గొర్రెలు వాటిని తిని తొమిది గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా మరో 50 గొర్రెలు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. రసాయన కంపెనీ యాజమాన్యాలు విషపూరిత వ్యర్థాలు బ్యాగులలో నింపి విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ వదిలేయడంతో వాటిని తిన్న మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయి. రసాయన కంపెనీలు విడుదల చేసే విషపూరిత వ్యర్థాలను పరిసర ప్రాంతాల్లో వదిలేయ కుండా కంపెనీ ఆవరణలోనే నిక్షిప్తం చేసేలా చర్యలు తీసుకోవాలి కానీ అలా కాకుండా కంపెనీ యాజమాన్యం విషపూరిత రసాయనలను పరిసర ప్రాంతాలలో వదిలి వేయడం వల్ల పర్యావరణం క్షీణించి వన్యప్రానులే కాకుండా ప్రజలు కూడా ప్రాణాలు కోల్పోతున్నప్పటికీ కంపెనీ



యాజమాన్యాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వారి నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కంపెనీ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని గొర్రెల కాపర్లు, గ్రామస్తులు కోరుతున్నారు..

# త్రిపురారంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనిఖీలు







**నల్లగొండ, అక్టోబర్ 06 (అక్షర కలం) ప్రతినిధి:**

నల్గొండ జిల్లా, త్రిపురారంలో ఉన్న తెలంగాణ గిరిజన బాలికల సంక్షేమ మినీ గురుకులాన్ని, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గిరిజన బాలికల సంక్షేమ మినీ గురుకులాన్ని తనిఖీ చేసి సెలవుల తర్వాత పాఠశాలకు వచ్చిన విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. వారి పేర్లు, వివరాలు ,ఇష్టం ఉన్న సబ్జెక్టులు ,తదితర అంశాలను ముచ్చటించారు. బాగా చదువుకోవాలని విద్యార్థులకు చెప్పారు. పిల్లలకు చాక్లెట్లు పంపిణీ చేశారు.విద్యార్థులు తరగతి గదిలో చదువుకోవడమే కాకుండా అక్కడే నెల పై పడుకుంటున్నారని తెలుసుకుని తక్షణమే 100 పరుపులను నల్గొండ నుండి పంపిస్తానని కలెక్టర్ చెప్పారు. మినీ గురుకులంలో నిర్మాణంలో ఉన్న ఆదనపు తరగతి గదులను ఆమె తనిఖీ చేశారు .సాధ్యమైనంత త్వరగా అదనపు తరగతి



గదుల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. మినీ గురుకులం గ్రౌండ్ లోతుగా ఉందని, మట్టి కావాలని ప్రిన్సిపల్ భారతి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి డాక్టర్లు, సిబ్బందితో మాట్లాడారు. అంతేకాక ఫార్మసీలో స్టాక్ లో ఉన్న మందులు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వస్తున్న పేషెంట్లు, వారికి అందిస్తున్న చికిత్స, రిజిస్టర్లు, రిపోర్టులు తదితర వివరాలను పరిశీలించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ,మినీ గురుకులం ప్రిన్సిపల్ భారతి, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్, తహసిల్దార్ ప్రమీల ,ఎంపీడీవో విజయలక్ష్మి, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఎంపీ వద్దిరాజు చిన్నారికి ఆశీస్సులు





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చిన్నారి రామ్ అతర్వ్ మొదటి పుట్టినరోజు వేడుకలకు హాజరై తన ఆశీస్సులు అందజేశారు.శాసనమండలి సభ్యులు ఎల్.రమణ మనవడు రామ్ అతర్వ్ ఒకటవ పుట్టినరోజు వేడుకలు సికింద్రాబాద్ జేడీ కన్వెన్షన్ హాలులో ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి,మాజీ మంత్రి గొడిశెల రాజేశం గౌడ్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తదితర ప్రముఖులతో కలిసి హాజరై అక్షింతలు వేసి రామ్ అతర్వ్ కు తమ ఆశీస్సులు అందజేశారు.

## అమృత మంజరి - అంకురం 2 "తన ప్రేమగల చేతుల నైపుణ్యం" పుస్తక ఆవిష్కరణ

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : అఖిల ప్రపంచ స్తుతి ధ్యాన నిలయం మనుజ్యోతి ఆశ్రమ ఆధ్వర్యంలో శ్రీమన్నారాయణ శ్రీలహరికృష్ణ దివ్య సముఖమున ఒకే దేవుడు , ఒకే దేశము ! అనే చైతన్యం తో రూపొందించిన అమృత మంజరి – అంకురం 2 "తన ప్రేమగల చేతుల నైపుణ్యం" పుస్తకమును సత్యసాయి సేవా సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ దమ్మల పాటి సుధాకర రావు , అచలగురు గీతా మందిర్ ఖమ్మం జిల్లా ప్రసిడెంట్ అచలానంద అహ్మద్ అబ్బాస్ , ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ , ఖమ్మం జిల్లా అధ్యక్షులు మరియు స్టేట్ సెక్రటరీ శ్రీ లతీఫ్ షేక్ , రిటైర్డ్ అసిస్టెంట్ ఇరిగేషన్ ఇంజనీర్ శ్రీ నిత్య నిర్మలానంద డా"శ్రీ సెలువోజు చంద్రమౌళి రాజయోగి , సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ట్రాఫిక్ పోలీస్ ఖమ్మం బెల్లం సత్యనారాయణ , సత్యసాయి సేవా సమితి ఖమ్మం జిల్లా కన్వీనియర్ ఆలస్యం నరసింహారావు మరియు ఇతర సాహితీ వేత్తలు పాల్గొని ఆవిష్కరించడం జరిగింది . రాయప్రోలు సుబ్రమణ్య శర్మ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రంథం యొక్క ముఖ్య ఉద్దేశం జాతి , కుల , మత, వర్ణ అనే విభేదాలు లేకుండా మానవ మనగడ (అందరూ) అంతా ఏకమై సృష్టిని కాకుండా సృష్టికర్తను పూజించాలి . మతము మార్చుకొనుట కాదు , మనస్సు మార్చుకొనుటయే ముఖ్యము అని అన్నారు . ఈ కార్యక్రమంలో మనుజ్యోతి ఆశ్రమ ఖమ్మం భక్త బృందం అయినటువంటి ఏం. శ్రీనివాస్ , ఎం నాగేశ్వరావు , జి రామకృష్ణ , కే శ్రీనివాస్ , కే అర్జున్ , కే హర్షిత్ , పి వెంకట్ తదితరులు పాల్గొన్నారు .

## గిరిజనుల దరఖాస్తులను స్వీకరించడం జరిగినది ...డేవిడ్ రాజ్...



**అక్షర కలం /భద్రాచలం**

ఐటీడీఏ కార్యాలయానికి వివిధ సమస్యల గురించి గిరిజనులు విన్నవించిన దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. సోమవారం నాడు వివిధ సమస్యల గురించి దరఖాస్తుల సమర్పించడానికి వచ్చిన గిరిజనుల నుండి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అధికారిక పనులపై వెళ్లి అందుబాటులో లేనందున తన ఛాంబర్ లో యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన అర్జీలు స్వీకరించారు. స్థానిక సంస్థల ఎన్నికల మోడల్ కోడ్ ఉన్నందున గిరిజనుల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను మాత్రమే స్వీకరించడం జరిగిందని అన్నారు. ఈరోజు గిరిజన దర్బార్ కు ఎక్కువ శాతం గిరిజనులు పోడు భూముల పట్టాల కొరకు, గిరి వికాసం ద్వారా సబ్సిడీపై కరెంటు, బోరు, మోటార్ల కొరకు, పోడు భూముల పట్టాలు ఆన్లైన్ చేయించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించుట కొరకు, అలాగే భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు ,గిరిజన గ్రామాలలో వ్యవసాయం చేసుకోవడానికి బోరు, మోటార్లు ఇప్పించుట కొరకు, మారుమూల ప్రాంత గిరిజన గ్రామాలకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం, కరెంటు ఇప్పించుట కొరకు, సోలార్ విద్యుత్ సరఫరా ఇప్పించుట కొరకు, నూతనంగా మత్య సొసైటీలు ఏర్పాటు కొరకు, వితంతు, ఒంటరి మహిళ, ఆసరా పెన్షన్లు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు, అలాగే దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు, ఏజెన్సీ సర్టిఫికెట్లు ఇప్పించుట కొరకు గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు.గిరిజనుల నుండి స్వీకరించిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్లో మరియు ఆన్లైన్ ద్వారా నమోదు చేయడం జరుగుతుందని, ప్రస్తుతం స్థానిక సంస్థల ఎలక్షన్ మోడల్ కోడ్ అమలులోకి వచ్చినందున వివిధ



సమస్యల గురించి అర్జీలు పెట్టిన గిరిజనుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, స్థానిక సంస్థల ఎన్నికల మోడల్ కోడ్ ముగియగానే వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పవర్ వేణు, కొండరెడ్ల విభాగం అధికారి రాజారావు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఇతర విభాగాలకు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గిరిజన కార్మికుల పొట్టగొట్టకండి.

**అక్షర కలం/ భద్రాచలం**

గత ఇరవై రోజులుగా సమ్మె చేస్తున్న పట్టించుకోకుండా హాస్టల్ డైలీ వెజ్ కార్మికుల జీతంతగ్గించి వేయటం పట్ల ఆగ్రహించిన కార్మికులు భద్రాచలం ఐటిడిఏ ముందు సోమవారం ఉదయం నుండి మెరుపు ధర్నాకు దిగారు ఖఏటూరునాగరం,ఉట్నూరు,ఐటిడిఎలతో సహా రాష్ట్రంమ్మొత్తం పాత పద్ధతిలో జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించినప్పటికీ భద్రాచలం ఐటిడిఏ పరిదిలో మాత్రం జీతాలు తగ్గించి కలెక్టర్ గెజిట్ ను విస్మరించి కార్మికులు పొట్టగొట్టారని డైలివేజ్ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.గిరిజన సంక్షేమ శాఖలో ద్వంద విధానాలు అమలుచేస్తున్నారని దీనివ్ల జిల్లాలో ప్రతి కార్మికుడు నెలకుపదహారు వేలరూపాయలు నష్టపోయారని ఆదోళన వ్యక్తం చేశారు.ఇప్పటికే ఇరవై ఐదురోజులుగా సమ్మె చేస్తున్న వర్కర్లు జీతాలు తగ్గించి వేయటంతో ఆగ్రహించి సోమవారం ఉదయం నుండి %xుణూ%కార్యలయం ముందు దర్నాకు దిగారు. ఈ సందర్భంగా జేఏసీనాయకులు సిఐటియు జిల్లా అద్యక్షులు కె బ్రహ్మాచారి,బి నాగేశ్వరరావు లు మాట్లాడుతూ ఇతర జిల్లాల లాగానే భద్రాచలం ఐటిడిఏ పరిధిలో కార్మికుల కూడా పాత పద్ధతిలోనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒకే డిపార్టుమెంట్ లో పనిచేస్తున్న కార్మికులకు రెండు రకాల జీతాలు చెల్లించడం ఏమిటని ప్రశ్నించారు.కార్మికులకు నెలలతరబడి జీతాలురాకపోయిన వచ్చే జీతం సగానికి సగంతగ్గించినా నకార్మికులు నూరు మూసుకుని పనిచేయాలనే అధికారులు ,ప్రభుత్వం చెప్పటం అన్యాయమని అన్నారు. డైలివేజ్ వర్కర్లకు ఇతర ఐటిడిఏ లలో వేసినట్లు ఇక్కడకూడా పాత జీతమే కలెక్టర్ గెజిట్ ప్రకారం చెల్లించకుంటే దర్నా యదావిధగా రాత్రి పూట కూడా కొనసాగుతుందని .ఔట్ సోర్సింగ్ వరకర్లకు పదిహేనువేల ఆరువందలు చెల్లించాలని డిండ్ చేశారు జె.ఏ.సి,నాయకులతో డి డి (యఫ్.ఏ.సి)అశోక్ చర్చించారు.తమసమస్యలు పరిష్కారం చేస్తే తప్ప తాము పోరాటంఆపేది లేదని జె ఎ సి నాయకులు తెగేచి చెప్పారు. దీంతో సమస్యని పి ఓ గారితో చర్చిస్తామని చెప్పారు.ఉదయం ప్రారంభమైన దర్నా సాయంత్రం కొనసాగుతూనే వుంది.కార్యక్రమంలో హీరాలాల్,కౌశల్యమం గీలాల్,ముత్తయ్య,జలందర్,స్వాప్ని,మంగ,నర్సింహారావు,స్వరూప,,తిరుపతమ్మ,జీవా,సమ్మక్క తోపాటుఉమ్మడి జిల్లా వర్కర్లు అందరు పెద్దసంఖ్యలో పాల్గొంటున్నారు



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955